RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :248 శుక్రవారం , జనవరి 02, 2025, పేజీలు -20 వెల :5/-

## ఎక్సైజ్ శాఖకు
## న్యూ ఇయర్ కిక్కు

- భారీగా సాగిన మద్యం అమ్మకాలు
- డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి
రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని - మిగతా2లో

## సందడిగా మారిన లోక్‌భవన్
### గవర్నర్‌కు సిఎం, మంత్రుల శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్చం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ -మిగతా2లో







## అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
### కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి -మిగతా2లో

## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు



### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. -మిగతా2లో



## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి :నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. -మిగతా2లో

## పాలమూరుపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ప్రాజెక్టు పూర్తి చేయాలంటే 80 వేల కోట్లు కావాలని వెల్లడి
- 27వేల కోట్లు ఖర్చేచేశామన్న బిఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తలే
- కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్, తదితరులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి
పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా -మిగతా2లో




## తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి
### మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఇవో వినతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి :తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక -మిగతా2లో



## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
### మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷-లాంట్, సోలార్ స్టీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి -మిగతా2లో

## కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం
### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముర్ము, మోడీ





తెలంగాణ పత్రిక ప్రతినిధి :పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ -2లో

## పలువ్వురు పోలీస్ సిబ్బంది పదవీవిరమణ
### ఉద్యోగులను సత్కరించి అభినందించిన కమిషనర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గచ్చిబౌలి లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగిన పదవీ విరమణ చేసిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ యం. రమేష్, జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్,పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. 2లో

## పబ్బుల పై ఈగిల్ టీమ్‌ల దాడులు
### డ్రగ్స్ వాడిన డిజెల అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : భాగ్యనగరంలో డ్రగ్స్ వినియోగంపై ఈగల్ టీమ్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పబ్బులపై నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించారు. సిటీలోని నాలుగు ప్రముఖ పబ్బుల్లో ఈగల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. -2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

**-మొదటి పేజీ తరువాయి:** భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.

# సందడిగా మారిన లోక్‌భవన్

**-మొదటి పేజీ తరువాయి:** కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

# అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**-మొదటి పేజీ తరువాయి:** న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.

# కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం

**-మొదటి పేజీ తరువాయి:** పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నట్లు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నట్లు -ప్రధాని మోదీ వెల్డించారు. అలాగే పలువురు కేంద్రమంత్రులు తమ సందేశాన్ని తెలిపారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పబ్బులపై ఈగిల్ టీమ్‌ల దాడులు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అధికారుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బఫెలో వైల్డ్ వింగ్స్, షెర్లాక్ ఇల్యూషన్, వేవ్ పబ్‌లలో పనిచేస్తున్న డీజేలు డ్రగ్స్ ప్రభావంలో మ్యూజిక్ నిర్వహిస్తున్నారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో శ్రీధర్, డేవిడ్, తన్వీర్ సింగ్, మణిభూషణం, రవికృష్ణ అనే ఐదుగురు డీజేలను పోలీసులు అరెస్ట్ చేశారు. పబ్బుల్లో యువతను ఆకర్షించే విధంగా డీజేలు డ్రగ్స్ వినియోగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నారని తెలిపారు. పబ్బుల సంస్కృతిలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగ్యనగరంలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా తమ సోదాలు కొనసాగుతాయని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. పబ్బుల నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో నగరంలోని పబ్‌లపై అధికారులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పాలమూరుపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**-మొదటి పేజీ తరువాయి:**ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

**-మొదటి పేజీ తరువాయి:** శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఆర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.

# నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**-మొదటి పేజీ తరువాయి:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

**-మొదటి పేజీ తరువాయి:** విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి-సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటషన్స్-2025' పేరుతో టి-సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహారణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**-మొదటి పేజీ తరువాయి:** మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# పలువురు పోలీస్ సిబ్బంది పదవీవిరమణ

**-మొదటి పేజీ తరువాయి:** పదవీ విరమణ చేసిన వారిలో.. శంషాబాద్ జోన్ ఏడీసీపీ కె. పూర్ణ చందర్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ కె సత్యా కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ఎస్ఐ జి. వెంకటేశ్వర్లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రెటైర్ అయిన సిబ్బంది డిపార్ట్‌మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో సుధీర్ఘకాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. జీవితంలో ముఖ్యంగా ప్రతి మనిషి కృతజ్ఞతా భావం కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించే మహిళలను అభినందిస్తూ సీపీ భావోద్వేగానికి లోనయ్యారు. సమాజంలో ఆన్‌లైన్ బెట్టింగ్ పెద్ద వ్యసనంగా తయారయ్యిందన్నారు. బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కొత్తగా వచ్చిన బిఎన్ఎస్ఎస్ చట్టలపై పోలీస్ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు బదిలీ లు జరిగినప్పుడు వారు కో-ఆపరేటివ్ సొసైటీలో జమ చేసుకున్న డబ్బు తీసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే సంబంధిత ఇతర కమిషనరేట్ కో-ఆపరేటివ్ సొసైటీలతో అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుని సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, ఐపిఎస్ మాట్లాడుతూ... మన నడవడిక ను బట్టే మన పిల్లలు అనుసరిస్తారన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ.. తమ అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. రిటైర్మెంట్ అనేది కేవలం ఉద్యోగానికే, కానీ పదవీ విరమణ చేసిన వారు సైతం పోలీస్ డెపార్ట్ మెంట్ కు అనుబంధంగా పని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ బి. రాజేశ్, ఎస్ బీ డిసిపి వైవీఎస్ సుధీంద్ర, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, అడ్మిన్ ఏడీసీపీ ఎండీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఎస్బీ ఏసీపీ ప్రకాష్, సీటీసీ ఏసీపీ గంగారం, సీఏఓ (అడ్మిన్) గీత, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బంగలాలో హిందువులపై ఆగని దాడులు

**-మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# మార్చాల ఉన్నత పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు..

-పట్టించుకొని ఉపాధ్యాయ బృందం,
విద్యార్థుల నిర్వహణ కమిటీ సభ్యులు...

తెలంగాణ పత్రిక కల్వకుర్తి (నియోజకవర్గం)





కల్వకుర్తి మండలం మార్చాల ఉన్నత పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి విద్యార్థులకు ఇబ్బందిగా మారాయి. ఈ పిచ్చి మొక్కల మధ్య విషపూరితమైన పాములు చొరబడే అవకాశాలున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి, ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కొరవడడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది.. మూత్రశాలలు అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల పాఠశాలల ఆవరణలో చెత్తా చెదారం పేరుకుపోవడం, మూత్రశాలల నిర్వహణ పట్టించుకోక పోవడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సమస్య, తరగతి గదుల వెనుకాల పిచ్చి మొక్కలు పెరగడంతో విద్యార్థులు ఇబ్బదులు పడుతున్నారు. ఇప్పటికైన ఉపాధ్యాయులు, విద్యార్థుల నిర్వహణ కమిటీ శ్రద్ధ వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# అథ్లెటిక్స్‌తో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ :





అథ్లెటిక్స్ క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. డిసెంబర్ 27, 28 తేదీలలో కరీంనగర్‌లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన మేడ్చల్ జిల్లా నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కుత్బుల్లాపూర్‌లోని ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాకింగ్, రన్నింగ్, జావలిన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ వంటి విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను మర్రి లక్ష్మణ్ రెడ్డి ఎమ్మెల్యేకు పరిచయం చేయగా, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అథ్లెటిక్స్ క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి బాట వేయడంతో పాటు జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రత్నకుమార్, శ్రీలక్ష్మి, లక్ష్మణ్ రావు, కోశాధికారి డి.లక్ష్మీతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# తితిదే ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

-మంథని లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణ ప్రతిపాదనల కోసం స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 1 ( తెలంగాణ పత్రిక )





మంథనిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. గురువారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లో టీ.టీ.డి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివాని గూడెం గుట్ట ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంచి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పణ కోసం అనువైన స్థలాలను పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్.డి.ఓ. సురేష్ ,తహసిల్దార్ ఆరిఫో ద్దిన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో నూతన సంవత్సర వేళ పోలీసుల 'స్ట్రైక్'.. అర్ధరాత్రి రోడ్లపైనే ఎస్సై అనూష!

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 01:

జన్నారం మండలంలోని 2026 నూతన సంవత్సర వేడుకలు జన్నారం మండలంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగాయి. నూతన సంవత్సర స్వాగత వేళ యువత ఉత్సాహం హద్దులు దాటి, సామాన్య ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష స్వయంగా రంగంలోకి దిగారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు.

**నిఘా నీడలో ప్రధాన కూడళ్లు**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే కాకుండా, ఇతరుల భద్రతకు విఘాతం కలిగించే వారిని అడ్డుకునేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు.

**బస్టాండ్ సెంటర్:** ప్రయాణికుల రద్దీ ఉండే చోట ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

**అంబేద్కర్ చౌరస్తా:** మండల ప్రధాన కూడలి కావడంతో ఇక్కడ ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.

**ధర్మారం చౌరస్తా:** ఇతర గ్రామాలకు వెళ్లే ఈ మార్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

**శాంతిభద్రతల కోసం రాత్రంతా రోడ్లపైనే..**

సాధారణంగా పండుగ వేళల్లో అల్లర్లు, మితిమీరిన వేగంతో బైక్ రేసింగ్‌లు వంటి ఘటనలు జరుగుతుంటాయి. వీటిని అరికట్టేందుకు ఎస్సై గొల్లపల్లి అనూష తన సిబ్బందితో కలిసి అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. "వేడుకలు జరుపుకోవడంలో తప్పు లేదు, కానీ అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదు" అనే నినాదంతో పోలీసులు ముందుకు సాగారు.

**మద్యం బాబులకు పోలీసుల షాక్**

బ్రీత్ అనలైజర్లతో నిర్వహించిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిని గుర్తించి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్సై హెచ్చరించారు. పోలీసుల ఈ ముందస్తు చర్యల వల్ల



మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**సిబ్బందికి అభినందనలు**

కఠినమైన చలిని సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని, ఎస్సై అనూషను మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ పహారా వల్ల 2026 ప్రారంభం జన్నారంలో ప్రశాంతంగా సాగింది.

## వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

పెద్దపల్లి, ప్రతినిది జనవరి 1 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వం అందిస్తున్న వివాహ ప్రోత్సాహక బహుమతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల, సకలాంగులకు వివాహం చేసుకొనినచో ప్రభుత్వం అందిస్తున్న రూ.1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు, దివ్యాంగులను వివాహం చేసుకొనిన కూడా మంజూరు చేయడానికి ప్రభుత్యము ఉత్తర్వులు జారీ చేసినారు. కావున దివ్యాంగులు, సకలాంగులు వివాహం చేసికొన్న తేదీతో 19.05.2025, తరువాత దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు www.epass.telangana.gov.in అనే వెబ్సైట్ ద్వారా ధరఖాస్తు చేసికొని సంబంధిత దరఖాస్తు ఫారం ను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయములో అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## వీధి కుక్కల సమస్యకు పరిష్కారం సర్పంచ్ మామిడి రాజు

ఇల్లంతకుంట జనవరి 1 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట గ్రామంలో ప్రజలను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యకు సర్పంచ్ మామిడి రాజు పరిష్కారం చూపించారు. గ్రామస్తులు ఫిర్యాదు చేయగానే వెంటనే స్పందించిన ఆయన, వీధుల్లో తిరుగుతున్న కుక్కలను పట్టించి కుక్కల సంరక్షణ కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేశారు. కుక్కల వల్ల పిల్లలు, మహిళలు, వృద్ధులు భయపడుతున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ ఈ చర్యలు చేపట్టడంతో గ్రామంలో ప్రజలకు ఊరట లభించింది. సర్పంచ్ తీసుకున్న నిర్ణయంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్యకు పరిష్కారం చూపినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సర్పంచ్ పనిచేస్తున్నారని వారు అన్నారు. ప్రజల భద్రతే తన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులు ముందుకూ కొనసాగిస్తామని సర్పంచ్ మామిడి రాజు తెలిపారు.

## .ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



కామారెడ్డి,జనవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని కామారెడ్డి జిల్లా బీబీపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గురువారం అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా నాయకులు అబ్రబోయిన స్వామి కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు నెలకొని, ప్రతి ఇంట్లో వెలుగులు వెల్లివిరియాలని ప్రార్థించారు. కొత్త ఏడాది ఆశలు, లక్ష్యాలు నెరవేరేలా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ప్రజల శ్రేయస్సే తమ రాజకీయ లక్ష్యమని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## గల్ఫ్ కార్మికులకు వారి కుటుంబాలకు శుభవార్త

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో,జనవరి 1, తెలంగాణ పత్రిక



గల్ఫ్ దేశాల్లో ఉన్న మన కార్మికులకు వారి కుటుంబాలకు కొత్త సంవత్సర వేళ తీపి కబురు అందింది. వలస కార్మికులకు పనికి తగిన వేతనం అమలు చేయాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం నిర్ణయించింది. ఖర్చులు పెరగడంతో జీతాలు పెంచాలని ప్రభుత్వం చట్టంలో మార్పులు చేసింది. ఈ నిర్ణయంపై ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు స్వదేశ్ పరికిపండ్ల హర్షం వ్యక్తం చేశారు. మన ప్రభుత్వం కూడా మినిమం రెఫరల్ వేజ్ పెంచాలని డిమాండ్ చేశారు. దానివల్ల మన ప్రభుత్వాల సిఫారసుతో కూడా వేతనాలు మరింతగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. కార్మికులు వివిధ నైపుణ్యాలు నేర్చుకొని గల్ఫ్ దేశాలకు వెళ్లాలని అలాంటప్పుడు ఉద్యోగ భద్రత ఉంటుందని వేతనాలు కూడా బాగుంటాయని సూచించారు. మరోవైపు దశాబ్దాలుగా ఎడారి దేశాల్లో చెమటోడుస్తున్న వలస కార్మికులకు ఇప్పుడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ఊరటనిచ్చే విషయం అని చెప్పుకోవచ్చు. గల్ఫ్ దేశాల్లోని ఏడు దేశాల్లో ఖర్చులు పెరిగి జీతాలు చాలక కార్మికులు ఇతర దేశాలకు వలస బాట పడుతున్నారు.. దీనివల్ల గల్ఫ్ లో పని చేసే కార్మికుల సంఖ్య తగ్గిపోతిందని దానివల్ల యూఏఈలో కార్మికుల కొరత తీవ్రమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. అదే జరిగితే రిక్రూట్ మెంట్ ఏజెన్సీలకు ఎదురు డబ్బులు చెల్లించి కార్మికులను దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది.. అందుకే యూ ఏ ఈ ప్రభుత్వం మేల్కొంది.. చట్ట సవరణ చేసి వేతనాలు పెంచింది.. ఈ పరిణామం అటు కార్మికులకు ఇటు వారి కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేయనుంది..ఐ

## కారు చెట్టు కుగుద్దుకొని మృతి చెందిన యువకుడు

కామారెడ్డి, జనవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




నూతన సంవత్సర వేళ విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు.

ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.

స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన గోపు నరేష్ (30) కామారెడ్డి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. నరేష్కు ఏడాదిన్నర క్రితమే ప్రస్తుత భిక్కనూరు సర్పంచ్ కూతురితో వివాహం జరిగింది. అయితే నరేష్ ఉద్యోగరీత్యా హైదరాబాద్లో ఉంటున్నట్టుగా తెలుస్తోంది. న్యూ ఇయర్ సందర్భంగా కామారెడ్డికి వచ్చిన నరేష్ గుమస్తా కాలనీ నుంచి ఇంటికి వెళ్తుండగా కలెక్టరేట్ సమీపంలోని జయశంకర్ కాలనీ వద్దకు రాగానే కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## దమ్మపేట గౌడ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 1

దమ్మపేట గౌడ్ సంఘం కార్యాలయం వద్ద గౌడ్ యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. యువత ఐక్యత, స్నేహభావం ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గౌడ్ యూత్ సభ్యులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధి దిశగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పానుగంటి సందీప్, యార్లగడ్డ మణికంఠ, మయూరి శ్రీకాంత్, పానుగంటి మణికంఠ, గొల్లపల్లి వెంకటేష్, యార్లగడ్డ రాజా, సింహాద్రి సాయి, పానుగంటి భార్గవ్, యార్లగడ్డ హరిబాబు, పానుగంటి లోకేష్, పానుగంటి గణేష్, యార్లగడ్డ రాము బ్రదర్స్, మట్టా మధు, మిడత శ్రీను, పానుగంటి శ్రీరామ్, పల్లెల తేజ, మయూరి హర్ష, యార్లగడ్డ ప్రకాష్, మిడత వేణు, వీరంకి చెన్న, పానుగంటి వెంకన్న, పానుగంటి చెన్న, చిలుకుబత్తుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నేత గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి జనవరి 1 (తెలంగాణ పత్రిక)

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు (జీబీఆర్) జన్మదిన వేడుకలు గురువారం వివేకానందనగర్ కాలనీలోని నివాసంలో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త అర్షణపల్లి చౌదరి దామోదర్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, రామకృష్ణ స్ట్రీట్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, సభ్యులు గుర్రం గాయత్రీప్రసాద్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమనేత మాచర్ల భద్రయ్యతోపాటు పెద్దసంఖ్యలో పార్టీ కార్యకర్తలు, పలువురు ప్రముఖులు పాల్గొని భాస్కరరావును శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరాకు శుభాకాంక్షల వెల్లువ

కూకట్‌పల్లి జనవరి 1 (తెలంగాణ పత్రిక)



నూతన ఆంగ్ల సంవత్సరం ప్రజల జీవితాల్లోకి సరికొత్త వెలుగులు తీసుకురావాలని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆర్.సతీష్ అన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, యువజన విభాగం అధ్యక్షులు జన్ను సాయిశ్రీనివాస్ ప్రభృతులు గురువారం సతీష్ అరోరాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ నియోజకవర్గం ప్రజలకు మంచిని చేకూర్చాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సతీష్ ఆరోరాను కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## మాఅనాథ వృద్ధులపై ఔదార్యం చాటుకున్న ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 01




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లోనీ ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు మానవసేవే మాధవ సేవ అన్నట్టుగా తమ మంచి మనసు చాటుకున్నారు నూతన సంవత్సరం పురస్కరించుకొని మాస్వచంద సంస్థ వృద్ధాశ్రమానికి 15000 వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకుల తోపాటు బియ్యంను వితరణచేశారు విద్యార్థులు గత10 సంవత్సరాలుగా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటూ తమ కిడ్డీ బ్యాంకులో ఉన్న డబ్బును జనవరి 01 న వృద్ధాశ్రమానికి వితరణగా అందించారు భవిష్యత్తులో ఇలాంటి వృద్ధాశ్రమాల అవసరం లేకుండా చేయడం కోసం తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలే కాకుండా సామాజిక సేవ ,సహాయం గురించి అవగాహన కల్పించడానికి కొరకు ఇటువంటి కార్యక్రమాన్ని మా పాఠశాల విద్యార్థుల చేత నిర్వహించడం జరిగిందని ఈకార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉన్నదంటూ తెలియజేశారు మా స్వచ్ఛంద సంస్థ అనాథ ఆశ్రమ నిర్వాహకులు సేవారత్న అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాల పట్ల అభిరుచిని కలిగి వృద్ధుల పట్ల సేవ, సహాయం చేయుటలో తమ పాత్రను గొప్పగా నిర్వహించడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగించాలని , పిల్లల్లో మానసిక స్థైర్యం,సేవ, నిబద్ధత ఉండాలని అది వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చేపూరి కిషన్ పంతుల వారి పద్మజ చాత్రబోయిన దేవరాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా అయ్యప్ప శోభాయాత్ర

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 01

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు గురువారం భక్తిశ్రద్ధలతో, సంతోష సంబరాలతో అయ్యప్పను స్మరిస్తూ, పాటలు పాడుతూ ఆడుతూ అయ్యప్ప స్వాముల శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు స్వాములు నడుమ మణికంఠ స్వామి పురవీధులలో దర్శనం ఇవ్వడంతో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున శోభాయాత్రను వీక్షిస్తూ మణికంఠ స్వామికి మంగళ హారతులు అందిస్తూ స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు గంభీరావుపేటలో ఈ శోభాయాత్ర ఒక కన్నుల పండుగల జరిగింది





# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి**
**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

బజాజ్ కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 1



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టిఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి ప్రధాన కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు-2026

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 1




సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో గురువారం న నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిదిలుగా డైరెక్టర్ (పి&పి) కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు కాంట్రాక్టు కార్మికులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరములో కంపనీ కి నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటివరకు 43 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసామని, మిగిలిన మూడు నెలల కాలంలో అందరి సమిష్ఠి కృషితో పనిచేసి, పనిగంటలను సద్వినియోగం చేసుకుని, మన నిర్దేశిత లక్ష్యాలు సాధించడం కోసం ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి కృషి చేయాలని తెలిపారు. 2025 సంవత్సరం లో సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధముగా అతి తక్కువ గని ప్రమాదాలు జరిగాయని భవిష్యత్తులో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణ సూత్రాలు పాటిస్తూ పాటు 'ప్రమాదరహిత సింగరేణి'గా అవతరించాలని కోరారు. అలాగే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే 2030 నాటికి మన కంపెనీ 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటుందని, చేరుకోవాలని, అందుకు ప్రతీ సింగరేణీయుడు ముఖ్యంగా యువ కార్మికులు గట్టి దీక్షతో పనిచేయాలని, వివిధ వ్యాపార విస్తరణ చర్యల్లో విజయవంతంగా ముందుకు పోతున్న మన సంస్థ ఇలాగే అభివృద్ధి పథంలో మరో వందేళ్లపాటు కొనసాగాలని, దీని కోసం ప్రతీ కార్మికుడు, అధికారి తమను తాము సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలని, ఇచ్చిన పని గంటలను సద్వినియోగం చేస్తూ, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణకు తోడ్పడాలని తెలిపారు. సింగరేణియులు వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యలతో, సుఖ శాంతులతో వర్ధిల్లాలని తెలియజేసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్& సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ డైరెక్టర్ డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీ పతి గౌడ్ కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంధి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ పాలకవర్గం





**-అర్బన్ కాలనీ చర్చిలో పాలక వర్గ సభ్యులను సన్మానించిన దేవయ్య పాస్టర్ మరియు సహచరులు**
**-పట్టణంలో పలు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు ఇండ్ల ముందు రంగు ముగ్గులను చెరిపిన ఆకతాయిలు**

తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 01)

నూతన సంవత్సరం పురస్కరించుకొని 2026 లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో దమ్మపేట పట్టణ ప్రజలకు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, రూపా రాంబాబు, చిన్నశెట్టి నాగలక్ష్మి, దాసరోజు సరిత, చాట్ల శ్రీనివాసరావు, దారా రమేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచాయతీ సిబ్బందికి తెలిపారు. దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు వార్డు సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తదనంతరం ప్రధాన రహదారిలో గల డ్రైనేజ్ ప్రక్కన మంచి నీరు పైపు లీకేజ్ అయ్యి నీరు వృథాగా పోతున్న ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే సంబంధిత సిబ్బందికి మంచి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలి అని సూచించారు. పట్టణంలో 2, 3 మరియు 4 వార్డులలో గల కాంగ్రెస్ పార్టీ కి చెందిన వార్డు సభ్యులు, నాయకులు, మద్దతు దారుల ఇండ్ల ముందు నూతన సంవత్సరము సందర్భంగా మహిళలు ముగ్గులు వేసి రంగులు దిద్దిన వాటిని అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గులను వేసిన రంగులను చెరిపిన విషయం తెలుసుకొని సంభందిత ఇండ్ల ముందు చెరిపిన ముగ్గులను పరిశీలించి, ఇలాంటి డిజారుడు పనులను, వికృత చేష్టలు చేస్తున్న వారికి గుణపాఠం చెప్పిస్తామని హెచ్చరించారు. ఆహ్వానం మేరకు బంజారా కాలనీ లో గల రమణ పాస్టర్ గా చేస్తున్న చర్చిని మరియు అర్బన్ కాలనీలో గల దేవయ్య పాస్టర్ గా చేస్తున్న చర్చిని సందర్శించగా పంచాయతీ పాలక వర్గ సభ్యులను మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, చవ్వా పోలయ్య, కందుల వెంకటేశ్వరావు, రొయ్యల కుమార్, ధర్మసోతు నరేష్, కుప్పాల రాంబాబు, గట్ల నాగరాజు లను పాస్టర్ దేవయ్య మరియు సహచరులు సన్మానించారు. తదనంతరం చర్చి నిర్వాహకులు చర్చికి వచ్చే వృద్ధులకు పంచాయతీ పాలకవర్గం మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ద్వారా చీరలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట్రామారావు, కే.వి సత్యనారాయణ, పండూరి వీరబాబు, దాసరోజు రామారావు, షేక్ బాషా తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పట్టణ కమిటీ



నర్సంపేట జనవరి 01 తెలంగాణ పత్రిక

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి బిఆర్ ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు నూతన సంవత్సరం లో ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లో బిఆర్ ఎస్ అనుబంధ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ లెక్కల విద్య సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, రూరల్ మండలం మాజీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, పట్టణ కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు మచ్చిక నరసయ్య, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్ ,నాగిశెట్టి ప్రసాద్, శివరాత్రి స్వామి, పి. వెంకటేశ్వర్లు, జి.చంద్రమౌళి,డి సదానందం ఆర్.సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రావుల సతీష్, పెండ్యాల యాదగిరి, పట్టణ నాయకులు చుక్కా అనిల్, మంద ప్రసాద్ పాలడుగుల రమేష్, సాలయ్య దోమ్మటి సంతోష్, విలీన గ్రామాల నాయకులు కే కుమారస్వామి రాంప్రసాద్ రూరల్ కార్యదర్శి నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు

## గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షల సందడి





**-అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా మిత్రులు**

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో గల అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ క్యాంప్ కార్యాలయం నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలతో, అభినందనలతో ఉత్సాహంగా మారింది. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, ఐదు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమం ఉదయం నుంచే ప్రారంభమై రోజంతా కొనసాగింది. క్యాంప్ కార్యాలయంలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆత్మీయంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడుతూ, గత ఏడాదిలో అమలైన అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుకు ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, త్రాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల నమ్మకం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికార యంత్రాంగం సమన్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతోంది. కొత్త సంవత్సరంలో కూడా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, ప్రతి గ్రామం, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు అందరూ కలిసి పనిచేస్తే అశ్వారావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతన సంవత్సర వేడుకలను ప్రత్యక్షంగా కవర్ చేశారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా పేర్కొంటూ, మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి హరీశ్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భూపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి

**-అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 1 తెలంగాణ పత్రిక

నూతన సంవత్సరం2026 సందర్భంగా మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి కలిసి మాజీ మంత్రి హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం రాష్ట్ర ప్రజలకు శాంతి, సుభిక్షత, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాటా సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మణిక్ యాదవ్, యువ నాయకుడు మణిక్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు ఈఎస్ వెంకట్ రెడ్డి, మణిక్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా యువ నాయకులు జైహింద్ పుట్టిన రోజు వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 1 :

కుత్బుల్లాపూర్ యువ నాయకులు కొలుకుల జైహింద్ పుట్టినరోజు సందర్భంగా శ్రీనివాస హోటల్స్ యజమాని శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్‌లో వారి నివాసం వద్ద స్వీట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలువురు పార్టీ నాయకులు, యూత్ కార్యకర్తలు, స్థానిక యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జైహింద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జైహింద్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ గుట్ట ఆలయానికి నూతన సంవత్సర భక్తుల పోటెత్తింపు





పటాన్చెరు నియోజకవర్గం జనవరి 1 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఈరోజు జరిగే అభిషేకాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు, జిల్లా ప్రజలకు ఆలయ తరఫున ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

-కొలన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ప్రజలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 1:

నిజాంపేట్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సరం2026 వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్) ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభాగ్యం, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పోతర్ల రవీందర్ రచించిన 'కేఎస్ఆర్ నూతన సంవత్సరం పాట' ను కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిజాంపేట్‌లో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభం చేకూరాలని, ప్రాంత అభివృద్ధి మరింత వేగంగా సాగాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, కేఎస్ఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఆంధ్రప్రభ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 1:

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ "ఆంధ్రప్రభ" తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ విశేష ఆదరణ పొందుతున్న "ఆంధ్రప్రభ" తెలుగు దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ కుత్బుల్లాపూర్ జోన్ ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి, విలేకరులు సంజీవ్, ప్రమోద్, స్టాఫ్ సంజీవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 1 :



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మేడ్చల్‌మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి, భూపతి రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని వేం నరేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరింతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# గణేష్ గడ్డ వినాయక దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్





-నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 1 తెలంగాణ పత్రిక

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో ఉన్న ప్రసిద్ధ గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయాన్ని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమానిని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, సీఐలు వినాయక రెడ్డి, నరేష్, రవీందర్ రెడ్డి, రమణా రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు రాజు, వెంకన్న, నరసింహ రెడ్డి, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 1 :

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ, నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు, కార్మిక సోదరులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కీమ్యా నాయక్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రావిచెట్టు బావి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిమ్య నాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. కిమ్య నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని సుంకిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్, ప్రదీప్, సందీప్ నాయక్, మోహన్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, కొండల యాదవ్,చుక్కాపూర్ యాదయ్య, తాండ్ర శేఖర్, కిమ్య నాయక్ కుమారుడు రాహుల్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాలార్జంగ్ పేట చర్చి లో ఆరాధన, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.




కోదాడ : జనవరి 01(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణం సాలార్జంగ్ పేట 9వ వార్డు నందు హోలీ గాస్పల్ ఫైర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు సైమన్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరాధనకు వచ్చిన వారందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరులు బాలు, మల్లేష్, పిటర్, ఎస్తేరు, సుజనా, శారమ్మ, సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, ఎస్ పుల్లయ్య, రాజశేఖర్ మలుసు, మహేష్, వీరబాబు, నవీన్, హుస్సేన్ స్టీఫెన్ పాల్, థామస్, రామకృష్ణ మరియు సంఘస్తులు యవనస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి గ్రామపంచాయతీ మహిళ సిబ్బందులకు చీరల పంపిణీ

-బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్,
జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు

అనంతగిరి : జనవరి 01(తెలంగాణ పత్రిక)



గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిలకు గురువారం అనంతగిరి బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆదిలక్ష్మి ల చేతుల మీదుగా అనంతగిరి గ్రామంలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ రాష్ట్ర నాయకుడిగా వెంకటేష్ బాబు జిల్లా ఉపాధ్యక్షుడిగా స్థానిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మారుతి కొండయ్య, గొల్ల సైదులు, అల్లే బోయిన పవన్, మునగ భాను, ఒట్టి సూరి, పెంటాల కృష్ణ, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కోర్టులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కోదాడ : జనవరి01(తెలంగాణ పత్రిక)




బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టులో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ నూతన సంవత్సర కేక్ కట్ చేసి న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన పొరపాట్లను సరిచేసుకొని ఈ నూతన సంవత్సరం లో,భవిష్యత్ లో ఉన్నతస్థాయి కి చేరుకునేలా పని చేసుకోవాలని కోరారు. జూనియర్ సివిల్ జడ్జి ఎం డి. ఉమర్ మాట్లాడుతూ. న్యాయవాద వృత్తి కత్తిమీద సాములాంటిదని, నిరంతరం అధ్యయనం చేస్తూ,కక్షిదారుల పక్షాన నిలబడి పోరాటం చేసే పనిలో ముందుండాలని కోరారు. ఈ సమయంలో న్యాయవాదులు తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం, చదవడం, నూతన విషయాలు నేర్చుకుంటూ మీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ. ఈ నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ కమిటీ మెంబెర్స్ నాగుబండి కృష్ణమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వరరావు, కరీం, సామానవీన్, సెగ్గెం.వెంకటాచలం, కానుగు మురళి, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జునరావు, పాలేటి నాగేశ్వరరావు, తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా, సాధు శరత్ బాబు, శ్రీనివాసుల శ్రీనివాస్, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, కె.ఎల్.ఎన్. ప్రసాద్, వి.రంగారావు,ఏడిడిఎల్.పి పి.సిలివేరు వెంకటేశ్వర్లు, ఏ జి పి సంపేట సుధాకర్, ఎస్.కె రహీం, బెల్లంకొండ గోవర్ధన్, రాజు, పాషా, వెంకటేశ్వర్లు, తాటి మురళి, హేమలత, రియాజ్, పెద్దబ్బాయ్, ఆవుల మల్లిఖార్జున్, బాలనర్సయ్య, శిల్ప, బండి వీరభద్రరావు, పిడతల.హనుమంతరావు, రేణు,సంధ్య,సాక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయవాద సింబల్,న్యాయదేవత బొమ్మతో చేసిన కేక్ ను సబ్ జడ్జి కె సురేష్ కట్ చేయగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జీలను పూల బొకేలు,శాలువాలతో న్యాయవాదులు ఘనంగా సన్మానించి,స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ గ్రామాన ఘనంగా సాగిన కొత్త సంవత్సర సంబరాలు

-కేకులు కోస్తూ, టపాసులు పేలుస్తూ, 2026 కు స్వాగతం పలికిన మండల ప్రజలు..
-వాకిళ్లలో వేసిన రంగవల్లులతో మెరిసిన పల్లెలు..

వీణవంక ప్రతినిధి, జనవరి 1( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో బుధవారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ, శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలు వాకిళ్లలో రంగవల్లులు వేస్తూ, 2026 ఆంగ్ల సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. నూతన సంవత్సర వేడుకలను క్రైస్తవ మందిరాలలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో నూతన సంవత్సరం రోజున కేక్ కట్ చేస్తూ, కొత్త సంవత్సరం వేడుకలను విద్యార్థులతో కలిసి, ఉపాధ్యాయులు, యజమాన్యం ఘనంగా జరుపుకున్నారు. బుధవారం అర్ధరాత్రి గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, గ్రామ గ్రామాన



బస్టాండ్ కూడళ్ల వద్ద యువకులు,రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు నూతన సంవత్సరానికి స్వాగతం చెప్తూ, టపాసులు పేలుస్తూ, కేక్ కట్ చేస్తూ, చిన్నారుల కేరింతల నడుమ ఆంగ్లది నూతన సంవత్సరానికి బుధవారం అర్ధరాత్రి ఘన స్వాగతం పలుకుతూ, నూతన సంవత్సర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు మండలంలో అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో రాత్రి



సమయంలో వెహికల్ తనిఖీ చేస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, పోలీసుల గస్తీతో, గ్రామ గ్రామాన నూతన సంవత్సర ఉత్సవాలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, అధికారులు, మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు, మిత్రులకు, సోషల్ మీడియా వేదికగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొగర్రాయి క్రీస్తు సంఘం చర్చిలో నూతన సంవత్సరం వేడుకలు

-క్రీస్తు సంఘం పాస్టర్ మీసాల ఆనందరావు

కోదాడ : జనవరి 01(తెలంగాణ పత్రిక)



నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలోని క్రీస్తు సంఘం చర్చి నందు ఆరాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు సంఘం పాస్టర్ మీసాల ఆనందరావు ఆధ్వర్యంలో ఆరాధన కూడికలు ఏర్పాటు చేసి సంఘ సభ్యుల సమక్షంలో ఆలయంలో నూతన సంవత్సరం కేక్ కట్ చేసి స్వీట్స్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమా కోరేగావ్ విజయ్ దివస్



ముధోల్:01జనవరి(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన ముధోల్ లోని యశ్వంత్ నగర్ లో భీమా కోరేగావ్ విజయ్ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం భీమా కోరేగావ్ 1818 జనవరి 1న జరిగిన యుద్ధంలో వీరమరణం పొంది అమరులైన మహార్ సైనికుల ధైర్య సాహసాలను గుర్తుచేస్తూ స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోన్ కాంబ్లె గంగాధర్ మాట్లాడుతూ కుల వ్యవస్థ దుర్మార్గపు అణచివేత, వివక్ష, అంటరాని తనం నుండి విముక్తి పొందడానికి మహార్ పీడిత కులానికి చెందిన ఐదు వందలమంది సైనికులు 1818 జనవరి ఒకటవ తేదీ నాడు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో తులసిరామ్, బీమ్ సైనిక్ యూత్ సభ్యులు,శ్యామ్ రావు, పండు, సంజు,గౌతమ్, సంజయ్ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కందికట్కూర్‌లో అంబేడ్కర్ మాల యువజన సంఘం ఎన్నికలు



ఇల్లంతకుంట జనవరి 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం కందికట్కూర్: గ్రామంలోని అంబేడ్కర్ మాల యువజన సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో సంఘం అధ్యక్షులుగా పెద్దూరు దేవయ్య, ఉపాధ్యక్షులుగా న్యాత అశోక్, ప్రధాన కార్యదర్శిగా ల్యగల శ్రీనివాస్, కోశాధికారిగా కొండి కొప్పుల రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అభ్యర్థులను గ్రామస్తులు, అభినందించారు.

# బస్సు రవాణా కోసం మెదక్ ఎంపీకి వినతి పత్రం అందజేసిన కొత్తపల్లి సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 01

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్ తో పాటు గ్రామస్తులు గురువారం రోజున మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని కలిసి తమ గ్రామంతో పాటు పరిసర గ్రామలకు తీవ్ర సమస్యగా మారిన బస్ రవాణా గురించి వివరిస్తూ బస్ సౌకర్యం కల్పించాలని ఎంపీ రఘునందరావు కు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందించిన ఎంపీ సిద్దిపేట డిఎంతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ బాల్ రాజు గౌడ్ తెలిపారు ఈకార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ తోపాటు గ్రామస్తులు సురేందర్ రెడ్డి చెర్ల శ్రీనివాస్ రంజిత్ రవి శ్రవణ్ యాదవ్ జిలస్వామి దేవగౌడ్ అన్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారుద

# బోధన్ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన బోధన్ టౌన్ సి ఐ. వెంకటనారాయణ

తెలంగాణపత్రిక బోధన్ మండలం. జనవరి.01.01.2026

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రజలకు పోలీస్ శాఖ తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బోధన్ టౌన్ సి. ఐ. వెంకట్ నారాయణ ఈ కొత్త సంవత్సరంలో సైబర్ క్రైమ్ నేరాలను మరియు డ్రగ్స్ గురించి ప్రజలకు అవేర్నెస్ చేయడం డ్రగ్స్ నియంత్రణ చర్యలు తీసుకోవాలి బోధన్ పట్టణ ప్రజలకు క్రైమ్ కీ గురికాకుండా. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తాగి వాహనాలు నడపకూడదు ముందుగా యువత చాలా జాగ్రత్తగా ఉండాలి ఇంకా సంవత్సరం కాబట్టి రోడ్ల పైన రాత్రిపూట వాహనాలను ఇష్టానుసారంగా నడపడం అలాగే త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేకలు వేయడం లైసెన్స్ లేకుండా నడిపిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం బో ధన్ టౌన్ సి ఐ. మాట్లాడుతూ వెంకటనారాయణ ఇ నూతన సంవత్సరములో పాడిపంటలు బాగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే బోధన్ పట్టణ చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ



ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ముధోల్:01జనవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న ఆధ్వర్యంలో గురువారం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి రైతులు,నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పులువురు మాట్లాడుతూ రైతులకు ప్రతి ఏటా కిసాన్ సమృద్ధి యోజన కింద రూ. 6వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచుతూ ప్రధాని తీసుకున్న నిర్ణయంతో రైతులకు ఆసరాగా ఉంటుందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులు మరింత అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. కిసాన్ సంయోజన కింద డబ్బులను పెంచడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్, విడిసి అధ్యక్షులు విట్టల్, ధర్మపురి శ్రీనివాస్,లవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

-ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా.

నల్లబెల్లి జనవరి 01 తెలంగాణ పత్రిక



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి కొలువై ఉన్న పెనుగొండ క్షేత్రానికి వాసవి పెనుగొండ అని నామకరణం చేసి అమలు పరచడం హర్షనీయమని ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు అసెంబ్లీలో ఏకాభిప్రాయ తీర్మానం చేసి పెనుగొండ క్షేత్రాన్ని వాసవి పెనుగొండ పట్టణంగా పేర్కొంటూ అమలు పరచడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా అక్కడి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు సహకరించిన మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



నల్లబెల్లి జనవరి 1 తెలంగాణ పత్రిక

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదండ్ల చిన్న కొమురయ్య ఇటీవల పాముకాటుతో మృతి చెందడంతో ఆ మృతుని చిన్ననాటి1992-93 పదవ తరగతి మిత్రులు రూ.26011/- ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్. తోపాటు బాల్యమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులను సన్మానించిన బాల్యమిత్రులు

నల్లబెల్లి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ దంపతులను బాల్యమిత్రులు గురువారం ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ తోపాటు లెంకాలపల్లి గ్రామానికి చెందిన కస్తూరి విజయలక్ష్మి రవీందర్ లను చిన్ననాటి మిత్రులు (1992 - 93 ఎస్ఎస్సి బ్యాచ్ ) శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్.రవీందర్. బాల్య మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఖానాపురం బీసీ కాలనీ ప్రజలకు తీరిన నీటి సమస్య

-నూతన బోరను ప్రారంభించిన సర్పంచ్ లాజర్, ఉపసర్పంచ్ జగ్గయ్య



అనంతగిరి : జనవరి 01(తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో బీసీ కాలనీలో ప్రజలకు నీటి సమస్య తీరింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కంటూ లాజరు, ఉపసర్పంచ్ గింజుపల్లి జగ్గయ్య మూడో వార్డులో నూతన బోరు ఏర్పాటుచేసి గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రారంభించారు. దీంతో గ్రామంలో 2,34,5 వార్డులలో నీటి సమస్య తీరుతుందని వేసవిలో సైతం నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వారు తెలిపారు. ప్రణాళిక ప్రకారం గ్రామంలో ఒకొక అభివృద్ధి కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామస్తులు సహకరించాలని ఈ సందర్భంగా వారు ఇరువురు కోరారు.ఇచ్చిన హామీ నెరవేర్చిన ఖానాపురం పాలకవర్గానికి బీసీ కాలనీ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్ లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, మాధవి గోపి, గ్రామస్తులు కొలిచలం వెంకటేశ్వర్లు,సిద్దేపల్లి లక్ష్మయ్య, ఆలూరి రమేష్, రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

# కృష్ణానాయక్ కు అదృష్టం వరించేనా ?

-ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సై..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



ఆమనగల్ మున్సిపాలిటీ రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులు పోటికి సిద్ధమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీ ఎన్నికలు జరుగనున్నాయి, ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో దాదాపుగా 25వేల జనాభా, 20వేల ఓట్లు,15 వార్డులు ఉన్నాయి. అందులో భాగంగా కొన్ని తండాలు,గ్రామాలు కూడా మున్సిపాలిలో విలీనమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నుండి కృష్ణా నాయక్ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కృష్ణ నాయక్ 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం, యువజన కాంగ్రెస్ లో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ పనిచేస్తూ పార్టీకి సేవలందిస్తున్నారు.పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్త అయిన కృష్ణానాయక్ కు ఈసారి చైర్మన్ పదవి దక్కించుకోవడంలో పార్టీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయని ప్రచారం జరుగుతుంది. పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది.

# విద్యుత్ షాక్‌తో దుడ్డె మృతి

ఇల్లంతకుంట జనవరి 1 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్: గ్రామానికి చెందిన రైతు మందాటి కనుక రెడ్డి పొలంలో ఉన్న దుడ్డె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు తాకడంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన దుడ్డె అక్కడికక్కడే మృతి చెందింది, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

# శౌర్య దినం భీమా కోరేగావ్ 208వ విజయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు

తెలంగాణ దినపత్రిక : జనవరి 1.. బోధన్ మండలం:

దొమ్మలెడగి గ్రామంలో గురువారం రోజు ఉదయం సమయమున శౌర్య దినం భీమా కోరేగావ్ 208వ విజయ దినోత్సవం సందర్భంగా,500 మంది మహర్ సైనికుల శౌర్యాన్ని స్మరిస్తూ డా. బీ.ఆర్. అంబేద్కర్ కి సమతా సైనిక్ దళ్ (ఎస్ ఎస్ డి) ఆధ్వర్యంలో ఘనంగా గౌరవ వందనం సమర్పించారు. అనంతరం బోధన్ పట్టణంలోని ప్రధాన అంబేద్కర్ విగ్రహం వద్ద సమతా సైనిక్ దళ్ ఎస్ ఎస్ డి - గౌరవ వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజంలోని మనువాదం విధించిన బానిసత్వ సంకెళ్లను తెంచేందుకు 500 మంది మహర్ వీరులు స్వాభిమానం కోసం యుద్ధం చేసి 28,000 పిశ్వ బ్రాహ్మణ సైన్యంపై విజయం సాధించిన చారిత్రక సందర్భంగా ఘనంగా స్మరించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బౌద్ధ గురువు బుద్ధఘోష్ మాట్లాడుతూ



శ్రీమహర్ వీరుల శౌర్యం, త్యాగం, అలాగే డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సమానత్వ భావజాలం యువతకు స్ఫూర్తిగా నిలిచిందని బౌద్ధ గురువు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బౌద్ధ గురువు భంతే బుద్ధఘోష్ , భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఉప అధ్యక్షులు-అశోక్ భాగ్యవాన్ బి ఎస్ ఐ, ఈసీ సభ్యులు-గోపాల్ కంబ్లె గారు,సురేకాంత్ వాగ్మారె గారు -మాజీ మార్కెట్ చేర్మెన్, సమతా సైనిక్ దళ్



జిల్లా సంఘటక్- కపిల్ కాలేవార్ సార్, ఎస్ ఎస్ డి,అర్బన్ ఇంచార్జి ఖుశల్ దేవ్ సార్, యశస్వి ఇన్చార్జి ఎస్ ఎస్ డి , ఇంచార్జి గౌతమ్ సుద్దెవార్ గారు,మాధవ్ వాగ్మారె -సర్పంచ్ అంబేద్కర్ నగర్, భీమ్రావ్ కాశ్వార్ - ఉపసర్పంచ్ దోమలేడిగి, వసంత్ కంబ్లె ఉపసర్పంచ్ అంబేద్కర్ నగర్, షిండే శంకర్ సెక్రటరీ, పల్నాటి యాదగిరి కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి టౌన్,జనవరి 01 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

హైదరాబాదులో గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ, సకల జన సంక్షేమ రాష్ట్రంగా సమస్త అభివృద్ధికి కేంద్రంగా ప్రజాస్వామ్యం స్ఫూర్తి కి ఆదర్శంగా నాలుగు కోట్ల ప్రజల సహకారంతో నవ వసంతాన తెలంగాణ గొప్ప విజయాలను సాధించాలని కోరుకుంటూ నా తెలంగాణ ప్రజలకు కామారెడ్డి పట్టణ ప్రజలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,రాబోయే మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు పొందుపరచడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ఉన్నారు,

# ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జనవరి 1

వైట్ హౌస్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ లకు నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.డి. ఆయూబ్ ఖాన్ లు కలవడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ప్రభుత్వం యొక్క పథకాలను వాటి ఉపయోగాలను ప్రజలకు చేరవేస్తూ, పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ యొక్క కార్యక్రమాలను ప్రజలకు తెలుపుతూ నాయకులు తమ యొక్క బాధ్యతలతో ఉండాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.రాబోవు ప్రతి ఎలక్షన్లలో కార్యకర్తలు బాగా పనిచేయాలని కోరారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహణ







- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 01 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది చూపిన అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదే ఉత్సాహంతో ప్రజలకు సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సుభాష్ చంద్ర బోస్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# "జీవలకు నట్టల మందుల పంపిణీ"

సదాశివనగర్, జనవరి1(తెలంగాణ పత్రిక):

ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు,పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాదికారి రాంప్రసాద్ అన్నారు.సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందును గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణతో జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ మందు ద్వారా మరణాలు తగ్గి,జీవాల ఆరోగ్యం మెరుగుతుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య-రమేష్,ఉప సర్పంచ్ గంగారాం,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నూతన సర్పంచులకు ఘన సన్మానం

కోదాడ : జనవరి 01(తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో గురువారం సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా సాగింది. ముందుగా సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి. నూతన సర్పంచ్ లు చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్య, దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, నల్లబండగూడెం గ్రామ సర్పంచ్ అల్సగాని భవాని శరబయ్య, రెడ్లకుంట గ్రామ సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు, ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, మంగళ్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ బాబ్జీ నాయక్‌లతో పాటు రిటైర్డ్ డీపీఓ వెంకటేశ్వర్లు ను దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులతో శాలువాలతో సత్కరించారు.అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా సాయి మందిరానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం కల్పించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, సాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగవరపు లక్ష్మణరావు, రవి, ధరావత్ నాగేశ్వరరావు, శేషు, ఆలయ అర్చకులు సాయి శర్మతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల సాధన్‌లో పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న





-మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 01 (తెలంగాణ పత్రిక):

ఈ రోజు మెదక్ పట్టణంలోని బాల సాధన్‌లో పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.పిల్లలతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన ఎస్పీ వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే భవిష్యత్తులో వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాల వివరాలు తెలుసుకొని, మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పిల్లలకు ప్రోత్సాహం అందించారు.పిల్లల భవిష్యత్తే సమాజ భవిష్యత్తు అని, వారు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. నూతన సంవత్సరంలో పిల్లలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐలు శ్రీ మహేష్, కృష్ణమూర్తి, శైలేందర్, బాల సాధన్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బోధన్ డివిజన్లోని. ఎడపల్లి మండల ప్రజలు షిరిడి సాయిబాబా ఆలయంలో పూజలు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు

తెలంగాణపత్రికబోధన్ మండలం. జనవరి. 01.01.2026

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి మండల ప్రజలు శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సాయిబాబా కి ప్రత్యేక పూజలు మరియు మంత్రోచ్చా ర ణ మరియు సాయిబాబా పూజకు వచ్చిన భక్తులు కొబ్బరికాయలు కొట్టడం మరియు అలాగే పూజ చేయించుకోవడం ఈ నూతన సంవత్సరం సందర్భంగా అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని షిరిడి సాయిబాబా యొక్క కృప ఏ ప్పుడు మా పై ఉండాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సాయిబాబాను దర్శించుకోవడం జరిగింది ఆలయ కమిటీ చైర్మన్ శర్మ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుండి శర్మ గారి ఆధ్వర్యంలో సాయిబాబా పూజ కార్యక్రమం మరియు ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు ఆయన. ఏ ప్పుడు ఆయుష్ ఆరోగ్యంతో ఉండాలని అక్కడికి వచ్చిన భక్తులు చెప్తున్నారు







# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026







తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 1

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం డెక్కన్ టోల్వేస్ ఆధ్వర్యంలో రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ నెల రోజుల పాటు నిర్వహించే రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలలో భాగంగా భారతదేశం అంతటా జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 జనవరి1 నుండి 31 వరకు జరుపు కుంటున్నారు ఈ చొరవ నిరంతర ప్రజా అవగాహన విద్య మరియు అమలు-కేంద్రీకృత కార్యకలాపాల ద్వారా సురక్షితమైన రహదారి ప్రవర్తనను ప్రోత్సహించడం ప్రమాదాలను నివారించడం మరియు మరణాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ విషయంలో జాతీయ రోడ్డు భద్రతా మాస ప్రారంభోత్సవం జాతీయ రహదారి -65లోని కంకోల్ టోల్ ప్లాజా లో జరిగింది ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా బ్యానర్లు బ్రోచర్లు ప్లకార్డులు మరియు ఫ్లైయర్‌ల ప్రదర్శనతో పాటు రోడ్డు వినియోగదారులకు అవగాహన సామగ్రిని పంపిణీ చేయడం సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులు మరియు బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు

# ‘అత్యవసర సమయంలో రక్తం ఇచ్చి ప్రాణ దాతలు అవ్వండి!

సదాశివనగర్, జనవరి 1(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణి డెలివరీ నిమిత్తం కామారెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి వెళ్లగా పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో మెరుగైన సేవల నిమిత్తం అక్కడి వైద్యులు ఆమెను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి అత్యవసరంగా రిఫర్ చేశారు.గాంధీ ఆసుపత్రిలో సంధ్యారాణికి తక్షణమే రక్తం అవసరమని వైద్యులు తెలియజేశారు.ఈ విషయం తెలుసుకున్న (ఐ.ఎస్.ఆర్.డి) సబ్యులు ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన స్వాలెంకి శ్రీకర్ వెంటనే స్పందించి రక్తదానం చేసి ఆమె ప్రసూతి నిమిత్తం బయటపడేలా సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యులు,కుటుంబ ప్రసూతి సంధ్యారాణి కుటుంబ సభ్యులు శ్రీకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.అత్యవసర సమయంలో రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరి జీవితాన్ని కాపాడినవాళ్లం అవుతాము.ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

# “ అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్:సంధ్య-విజయ్ కుమార్





సదాశివనగర్, జనవరి 1(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి తాండలో స్మశాన వాటిక స్థలంలో పెరిగిపోయిన ముళ్లపదలు అపరిశుభ్రత,డంపింగ్ యార్డు,అంగన్వాడీ,ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డితో కలసి పరిశీలించారు.అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను సర్పంచ్ పరిశీలించారు.వారి వెంట ఉప సర్పంచ్ రవీందర్,వెంకట్ రావు,రమేష్,ప్రేమ్ దాస్ పాల్గొన్నారు.ద

# కిసాన్ సమ్మన్ నిధి పథకంపై రైతుల హర్షం



ముధోల్:01జనవరి(తెలంగాణ పత్రిక)

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది రైతుల శ్రేయస్సు, అభివృద్ధి కోసం కిసాన్ సమ్మన్ నిధి పథకం కింద రూ 6వేల నుండి 10వేలకు పెంచడంతో బీజేపీ నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వివేకానంద చౌరస్త వద్ద దేశ ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పథకాలను అందజేస్తుందన్నారు. పీఎం కిసాన్ యోజన కింద రైతులకు వ్యవసాయ పనిముట్ల పై సబ్సిడీ యంత్రాలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్ రమేష్, జీవన్, సాయి, విజేష్, మేకల సాయి తోపాటు రైతులు పాల్గొన్నారు.

# రైకోడు క్రికెట్ జట్టుకు నూతన సంవత్సర సందర్భంగా క్రికెట్ కిట్టు ను బహుమతిగా ఇవ్వడం జరిగింది.

– మెట్ల కుంట్ల. సంగమేష్ పటేల్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్. జనవరి1:



న్యూస్ రిపోర్టర్ దత్తు – నూతన సంవత్సర పురస్కరించుకొని రైకోడ్ మండలంలోని యువకు లకు క్రీడలను ప్రోత్సహించడం కోసం రైకోడు క్రికెట్ యువకుల కు సంగమేష్ పటేల్ తనవంతు గా క్రికెట్ కిట్టును అందజే యడం జరిగింది. క్రీడాకారులకు నేను ఎప్పుడూ అండగా ఉంటానని తనకు తోచిన సహాయం ఎప్పుడూ చేస్తానని సంగమేష్ పటేల్ గారు తెలంగాణ పత్రిక ద్వారా తన సంతోషాన్ని పాలుపంచుకోవడం జరిగింది.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్



**తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జనవరి 1**

ఈ రోజు సూర్యాపేట పట్టణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య కార్యకర్తలు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వట్టె జానయ్య యాదవ్ గపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ హక్కుల సాధన కోసం చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో రాజకీయ అవగాహన పెంపొందించుకుని ఐక్యంగా పోరాడినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొంటూ, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభ నాగరాజు, మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య,కోల.కర్ణకర్, లింగాల సైదులు, జానకి రాములు, మల్లేష్, వర్రె కవిత,మీర్ పర్వీన్, బాల్మీకి. దీపమాల, సంజన, బొమ్మగాని. సైదులు, జానయ్య,హుస్సేన్ తదితరులు

## రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలి : ఎంవీఐ వాసుదేవ రావు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 01 పెబ్బేరు:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని పెబ్బేరు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) వాసుదేవ రావు పిలుపునిచ్చారు. గురువారం పెబ్బేరు ఎంవీఐ కార్యాలయంలో పెబ్బేరు పట్టణ రెండవ ఎస్సై దివ్య రెడ్డితో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన అవగాహన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంవీఐ వాసుదేవ రావు మాట్లాడుతూ, అతి వేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. కారు నడిపే వారు సీటుబెల్టు తప్పనిసరిగా ధరిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని తెలిపారు. అలాగే ఆటోలు, మ్యాక్సీ క్యాబ్లు, లారీలు, స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉషన్న, కార్యాలయ సిబ్బంది ఉమారాణి, వెంకటేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**కామారెడ్డి ,జనవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్స్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది. రహదారి నియమాలు హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత, ఉపయోగం గురించి వివరించడం, రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ 6 కార్యక్రమములో మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# పోడు భూముల్లో కార్పొరేట్ వ్యవసాయం

**- అడవి మధ్యలో భారీగా వ్యవసాయం చేస్తున్న దళారులు?**
**- అమాయక గిరిజనులకు పైసా ఆశ చూపి భూమిలో సేద్యం చేస్తున్న వైనం?**
**- ములకలపల్లి అడవి ప్రాంతంలో భారీగా సాగు!**
**- పోడు పట్టాలంటూ కొట్టి పారేస్తున్న ఫారెస్ట్ అధికారులు?**

**అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 1, తెలంగాణ పత్రిక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి సమీపంలో కమలాపురం అటవీ సమీపాన ఓ బడా బాబు భారీ స్థాయిలకు కార్పొరేట్ వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో అమాయక గిరిజనుల పోడు భూములను కౌలు రూపంలో తీసుకొని రహస్యంగా ఫారెస్ట్ అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని విద్యుత్ కనెక్షన్లు బోరుబావులను ఏర్పాటు చేసి కార్పొరేట్ వ్యవసాయానికి నాంది పలుకుతున్నారు. చుట్టూ వందల ఎకరాల మధ్యలో ఇటువంటి భారీ వ్యవసాయం ఎలా సాధ్యమని అనేకమంది విమర్శిస్తున్న కేవలం పొడి పట్టాలంటూ కొట్టి పారేస్తున్న విధానాన్ని చూస్తుంటే అధికార యంత్రానికి భారీ స్థాయిలో ముడుపులు చెల్లించినట్లు తెలుస్తుంది.

**వేల ఎకరాల మధ్యలో పదులు ఎకరాల వ్యవసాయం!**

నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలం అంతా ఏజెన్సీ ప్రాంతమే ఇటువంటి గ్రామాలలో ఎక్కువ శాతం గిరిజనులు నివసిస్తూ పొడి భూములపై ఆధారపడుతూ జీవనం కొనసాగిస్తుంటారు. కమలాపురం ప్రాంతంలోని ఎక్కువగా ఫారెస్ట్ రిజర్వే ఫారెస్ట్ భూములు కలిగి ఉండటంతో కొందరు గిరిజనులు ఫారెస్ట్



భూములలో ప్రవేశించి పొడి భూములుగా సాగు చేసుకునుటకు ప్రయత్నిస్తుంటారు అటువంటి సందర్భంలో ఫారెస్ట్ అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు చెల్లించి పోడు భూములను కొన్నాళ్ల వరకు కొనసాగిస్తారు. ఇట్టి ప్రాంతమైన కమలాపురంలో ఫారెస్ట్ భూములు వేల ఎకరాలు విస్తరణ కలిగి ఉండటం మధ్యలో మాత్రం సుమారు 50 ఎకరాల మేరకు కార్పొరేట్ వ్యవసాయం భారీ స్థాయి కొనసాగిస్తున్న దీనిపై ఏ అధికారి సైతం కన్నీటి చూసిన దాఖలాలు ఉండవని ఆయా గ్రామస్తులు అధికారులు తీరని తప్పుపడుతున్నారు.

**పోడు భూములపై దళారుల కన్ను?**

వందల ఎకరాల ఫారెస్ట్ భూములలో ఎక్కడో ఒకచోట రెండు ఎకరాలతో మొదలైన పొలు భూమి వ్యవసాయం సంవత్సరం పెరుగుతూ పదుల నుండి 50 నుండి వందల ఎకరాల భూమిని సేద్యంలో తీసుకురావడంతో వాటిపై కొందరు దళారులు కార్పొరేట్ వ్యవసాయానికి మార్చేస్తున్నారు నిజానికి ఫారెస్ట్ భూములు కనుమరుగయ్యే దిశలో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం సైతం నిద్ర వ్యవస్థలో ఉండటమే ప్రధాన కారణమని తెలుస్తుంది దీనికి స్థానిక రాజకీయ నాయకులు కొందరు ఫారెస్ట్ అధికారులను రాజకీయం ద్వారా కట్టడి చేయడం వల్ల ఫారెస్ట్ భూమి తరుగుదల మొదలయ్యి చివరికి పోడుభూమి కింద మారి తదుపరి కార్పొరేట్ వ్యవసాయంలో సేద్యానికి శ్రీకారం శ్రీకారం చుడుతున్నారు.

**కనుమరుగయ్య దిశలో ఫారెస్ట్ భూములు?**

ములకలపల్లి పట్టణ సమీపంలోని కమలాపురం గ్రామంలోని అడవి మధ్యలో భారీ స్థాయిగా పోడు వ్యవసాయం కొనసాగిస్తున్నారు భూమిలో ఇటువంటి వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చింది ఎవరు పోడు పట్టాలు మంజూరు అయిన పేమట కార్పొరేట్ వ్యవసాయానికి కారకులు ఎవరు గిరిజనులను ముందుచూపుతో వెనక నుండి నడిపించే రాజకీయ శక్తులు ఎవరు అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి ఇటువంటి సందేహాలలో రాబోయే రోజుల్లో పోడు భూములు పూర్తిగా కనుమరుగాయి చివరికి వ్యవసాయంత్ర భూములుగా మారుతాయని అవి కూడా గిరిజనుల చేతిలో నుండి గిరిజన ఇతరులు వాటిని క్రమి విక్రయాలు సైతం జరుపుకుని వారి పేర్లు పై పట్టాలు కూడా పొందే మార్గదర్శకాలు కూడా ఏర్పడతాయని ఇటువంటి విధానాన్ని పీచా చట్టాన్ని తొంగులో తొక్కినట్లు ఉంటుందని కొందరికి గిరిజన హక్కుల పోరాట సమితి నాయకులు సైతం మండిపడుతున్నారు. నాటి అడవులలో ఇటువంటి కార్పొరేట్ వ్యవసాయం నిజంగా గిరిజన్లో చేస్తున్నారా! గిరిజనేతర్లే చేస్తున్నారన్నా సందేహాలు సైతం ఆయా ప్రాంతాల్లో చర్చిని అంశంగా మారింది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు దీని వెనుక ఉన్న దళారి వ్యవస్థను నిర్మూలించాలని పోడు భూముల గిరిజన చేతుల్లోనే కొనసాగించే విధంగా కొత్త చట్టాలు రూపకల్పన చేయాలని రాబోయే కాలంలో అడవులను సైతం తొలగించి పోడు భూములుగా మార్చి తదుపరి గిరిజనేతరుల చేతులలో భూములు వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపడితే అడవులను కాపాడే మార్గాలు కనిపిస్తాయని మొలకలపల్లి పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా జన్నారం మండల అధ్యక్షుడిగా జునుగురు గణేష్

**- నియామక పత్రం అందజేసిన భూక్యా జాన్సన్ నాయక్**

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 1:**

ఖానాపూర్ కాంసెన్సీలోని జన్నారం మండలం బిఆర్ఎస్ పార్టీలో నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని, కష్టపడే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పునరుద్ఘాటించారు. గురువారం ఖానాపూర్ పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో, జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన ఉత్సాహవంతుడైన కార్యకర్త జునుగురు గణేష్ను జన్నారం మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమించారు.

**డిజిటల్ వేదికగా పార్టీ బలోపేతమే లక్ష్యం**

ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా అనేది రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. “ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి. మన నాయకుడు కేసీఆర్ ఆశయాలను, తెలంగాణ ప్రగతి కోసం పార్టీ చేసిన కృషిని గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా విభాగానిదే“ అని ఆయన అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ,



ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని గణేష్‌కు దిశానిర్దేశం చేశారు.

**గణేష్ నియామకం పై హర్షం**

కామన్ పల్లి గ్రామం నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న గణేష్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పార్టీ గళాన్ని వినిపించే గణేష్ నియామకం మండలంలో పార్టీకి కొత్త ఊపిరి పోస్తుందని సీనియర్ నాయకులు అభిప్రాయపడ్డారు.

**నాయకత్వానికి రుణపడి ఉంటాను: జునుగురు గణేష్**

నియామక పత్రం అందుకున్న అనంతరం జునుగురు గణేష్ మాట్లాడుతూ.. “సాధారణ కార్యకర్తగా ఉన్న నాకు ఇంతటి పెద్ద బాధ్యతను అప్పగించిన ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారికి, మండల పార్టీ నాయకత్వానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. రానున్న రోజుల్లో




పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తాను. సోషల్ మీడియాను అస్త్రంగా చేసుకుని జన్నారం మండలంలో బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడిస్తాం“ అని ఉద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల మరియు ఖానాపూర్ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ కు కొత్త సంవత్సరం శుభాకాంక్షల వెల్లువ

**-విద్యార్థుల చలి నుండి రక్షణ పొందే దుప్పట్లు అందించిన పలు శాఖల అధికారులు**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 జనవరి**

కొత్త సంవత్సరం ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు వాళ్ళ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, కార్యాలయ సిబ్బంది కలిసి విద్యార్థుల చలి నుండి రక్షణ పొందే దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు



రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలన్నారు.జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు మరియు విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు



చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం మరింత ఉత్సాహంతో అధికారులు పనిచేసి ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా చూడాలన్నారు.నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# “మాలిన్యాలు తొలగించాలి“

(తెలంగాణ పత్రిక వనపర్తి ప్రతినిధి జనవరి 01)

“గిరగిరా గిరగిరా కాలం అప్పుడే తిరిగి వచ్చింది. బీర బీర కొత్త సంవత్సరంలోకి తొంగి చూసిందిజీవితం. గత కాలపు యుద్ధ పిపాసుల ఘోరకృత్యాలు. క్షతగాత్రుల ఆక్రంధనలు. ఆకలి కేకలు అర్ధనాదాలు. ప్రకృతి విపత్తులతో చెదివిన గూళ్ళు. పగిలిన హృదయాలు. మతోన్మాద, ఉగ్రవాద ముష్కరుల ఘోర కృత్యాలు. మదమెక్కిన మృగాల పైశాచికత్వాలు. ఫ్యూడల్,పెట్టుబడి దారిశక్తుల శ్రమ దోపిడి.. గనులను కొల్లగొట్టే తోడేళ్ల వికట హాస్యం లాంటి చేదు జ్ఞాపకాలే గతమంతా కన్నీటి మాటున కరిగిన కన్నీళ్లే. ఇంకిన మోములే. ఆధునిక మనిషిలో పరుగు,పరువు, వేగం పెరిగింది. ఆలోచనలు, విజ్ఞానం, పెరిగాయి. పేదరికం, దారిద్రం, కులవివక్షత, అజ్ఞానం పెరిగింది. కుట్రలు, కుతంత్రాలు, అవినీతి, ఆశ్రితపక్షపాతము పెరిగింది. మానసిక, శారీరక, సామాజిక నైతికత లాంటి రుగ్మతలు పెరిగాయి. శ్రమ చౌర్యము, కాలం వినియోగం పెరిగింది. మరోవైపు బుద్ధి జీవుల్లో వైట్ కలర్ బ్యూరోకాట్లలో నీయంతృత్వం, అహాంకారము, డామినేటీజం



తలకెక్కి, తోటి మనిషిని హేళనగా, లీస్టుగా, (నీచంగా ) చూడడం పెరిగింది. వారిలో మానసిక స్వీయ నియంత్రణ ధోరణి తగ్గింది. ముఖ్యంగా పాలిటిక్స్ లో ఖద్దరు బట్టల మాటున ప్రజాసేవ పేరుతో జనశావ చేసే తత్వం తోపెరిగింది. అవినీతి, ఆహాంకారం, కులపీలింగ్, కుంభకోణం,విలాస తత్వం వికటాహాసం చేస్తున్నాయి. నీతిని అవినీతి మయంచేశారు. న్యాయాన్ని అన్యాయమయంగా చేశారు.ధర్మాన్ని అధర్మంగా మార్చారు. లౌకిక తత్వాన్ని సనాతన ధర్మంగా వల్లిస్తున్నారు. అమ్మ పేగు బంధాన్ని తెంచుతున్నారు. ఆధునిక కాలనీతులు మానవసంబంధాలు మని (డబ్బు) సంభందాలుగా మారాయి. మౌనం చేతగాని తనం గాను, మాటలు, పోజులు విజ్ఞానవంతులుగా మారాయి. ఎంత ఎక్కువ అవినీతి అక్రమాలకు పాల్పడితే అంత ఎత్తుకు శ్రీమంతుడుగా కీర్తింపబడుతున్నారు. ఉండాల్సినవి ఆటవిక సమాజంలో కాక ఆధునిక, అంతరిక్ష సమాజపురోగమణ పరిణామ క్రమంలో ఉండటం గమనార్హం. మట్టిని ఎట్టిగా భావించే సమాజం ఇది. మట్టే పరిమళాలు వెదజల్లి మట్టే నుండే, బువ్వ, మాణిక్యాలను ప్రసాదిస్తుంటే ప్రకృతి తనవంత శిశిరం వదలి శోభ పురివిప్పుకుంటుంటే మట్టి నుండి వచ్చిన మనిషి తనమాలీన్యాని వదిలేప్పుడూ 2026 కొత్త సంవత్సరంలో నా కోటి ఆశలతో స్వాగతం పలుకుదాం. కోటి కాంతులు పడేవిల్లా స్వాగతం పలుకుదాం నూతన సంవత్సర శుభాకాంక్షలు. డి.కృష్ణయ్య (హిమబిందు) వీపనగండ్ల.

# 3న కామారెడ్డి లో హెచ్.సి.ఎల్ టెక్ బీ లో మెగా ఉద్యోగ మేళా

కామారెడ్డి ,జనవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంటర్ విద్యార్థులకు (2024 / 2025 లో పూర్తి చేసుకున్న వారికి) 2026లో పూర్తి చేసుకోబోతున్న వారికి హెచ్ సి ఎల్ టెక్ వారి ఆద్వర్యంలో ఈ నెల తేది 3న శనివారం సాఫ్ట్వేర్ రంగంలో ఐటి ,డిపిఓ పోస్టు కొరకు జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ సైన్స్) కళాశాల, కామర్స్ ల్యాబ్, కామారెడ్డిలో మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు షేక్ సలాం , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, కామారెడ్డి హెచ్ సి ఎల్ సంస్థ ఇంచార్జి రాజుల రాజేష్ కుమార్ తెలిపారు. వారు నిర్వహిస్తున్న కొరకు ఎంపీసీ, సిఇసి, బైపిసి, వొకేషనల్, హెచ్ ఇ సి గ్రూపులతో 2024 , 2025 , 2026లో పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు ఈ నెల 3న శనివారం నాడు జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ సైన్స్) కళాశాల, కామర్స్ ల్యాబ్, కామారెడ్డినందు ప్రభుత్వ రంగ మరియు ప్రైవేట్ కళాశాలల అభ్యర్థులు తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, (2) ఇంటర్మీడియట్ పాస్ లేదా ఆన్లైన్సర్టిఫికెట్ నకలు (3) ఆధార్ కార్డు నకలు, జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ సైన్స్) కళాశాల, కామర్స్ ల్యాబ్, కామారెడ్డి సమయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్స్కు :https://bit.ly/HCLTB`Telangana పూర్తి వివరాలకు ఈ క్రింది నంబరుకు సంప్రదించాలని తెలిపారు. రాజుల రాజేష్ కుమార్, హెచ్.సి.ఎల్ ఎరియా ప్రతినిధి 8074065803 / 9701665424



# గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- అందరూసుఖశాంతులతో ఉండాలి
- సర్పంచ్లోయపల్లి శ్రీనివాసరావు

కామారెడ్డి, జనవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నూతన సంవత్సరంలో మనుషులు సుఖ సంతోషాలతో జీవించాలని, మానవత్వం విలువలు ఎరిగి మనిషిని మనిషి గౌరవించే పరిస్థితులు కలిగి, మనుషులు ఒకరినొకరు ప్రేమ సంతోషాలతో సహవాసం కలిగి జీవించాలని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి గలగుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ మేనేజింగ్ ట్రస్టీ పాస్టర్ శ్రీనివాస్ సాప అన్నారు.సంగమేశ్వర్ గ్రామంలో గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



లోయపల్లి శ్రీనివాసరావు సంగమేశ్వర్ గ్రామ నూతన సర్పంచు పాల్గొని గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. ప్రజలందరు ఈ నూతన సంవత్సరములో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. గత అనుభవాలను మననం చేసుకుంటూ పాతవి వదిలి నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో నూతన విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని, ఆలయ బాలయ్ తీసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాప పవిత్ర, కమలా మోహన్ రెడ్డి, రిబ్కా రాజు, కీర్తన ప్రేమ్ కుమార్, మరియమ్మ మార్కు, పున్నమ్మ రాజయ్య, సంతోష నర్సింలు, కరుణమ్మ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 242 డ్రంకన్ డ్రైవ్ కేసులు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,జనవరి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర న్యూ ఇయర్ సందర్భంగా పోలీస్ శాఖ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 242 మందిపై కేసులు నమోదు చేశారు. న్యూ ఇయర్ సందర్భంగా డ్రంకన్ డ్రైవ్లై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు.

**జిల్లా వ్యాప్తంగా 242 కేసులు నమోదు..**

జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి జనవరి 1 ఉదయం 5 గంటల వరకు ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో ఎక్కడికక్కడ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నూతన సంవత్సర వేళ మందుబాబులు మద్యం తాగి సంబరాలు చేసుకున్నారు. కాగాజిల్లా వ్యాప్తంగా చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో 242 కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.



# టీఎస్ యుటిఎఫ్ డైరీలు, వాల్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీఈఓ అబ్దుల్ గని

- టీఎస్ యుటిఎఫ్ కార్యక్రమాలు అభినందనీయం
- నాణ్యమైన విద్యతోనే ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 01:

ప్రాథమిక, ఉన్నత విద్యను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు. బుధవారం సాయంత్రం తన కార్యాలయ ఆవరణలో 2026 సంవత్సరానికి సంబంధించిన టీఎస్ యుటిఎఫ్ డైరీలు, వాల్ క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ,



నాణ్యమైన విద్య అందించడం ఉపాధ్యాయుల బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని సూచించారు. విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీఎస్ యుటిఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు



కే.జ్యోతి, బి.వెంకటేష్, కోశాధికారి తిమ్మప్ప, డీఎస్ఓ శ్రీనివాసులు, ఆనంద్తో పాటు జిల్లా కార్యదర్శులు హామీద్, పి.శ్రీనివాస్ గౌడ్, జి.మురళి, ఎ.వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే నాయకులు ఎన్. చంద్రయ్య, మల్లేష్, డి.కృష్ణ, లక్ష్మణ్ గౌడ్, నాగరాజు, డి.రాము, నరసింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861అమలు

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 జనవరి

మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జనవరి 01 నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 జనవరి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు. జిల్లా కలెక్టర్ గురువారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. కలెక్టర్తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు.

# TSUTF మెదక్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరన

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 జనవరి



TSUTF మెదక్ జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు,గూా యూనస్ DSO రాజిరెడ్డి గార్లు, జిల్లా కలెక్టరేట్ ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా DRO భుజంగరావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పద్మారావు ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు భీమ్లా నాయక్, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శిలు శేఖర్, యేసయ్య, జిల్లా కమిటీ సభ్యులు భూషణం, పోచయ్య ప్రేమ్ కుమార్ కెవిఆర్ నాయుడు రవి, శరవన్ మాణిక్యం రవీందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మైదం జోగేశ్వర్

దేవరుప్పుల, జనవరి 1 (తెలంగాణ పత్రిక)



దేవరుప్పుల మండలం చిన్న మాడూర్ గ్రామంలో కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి గురువారం గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ భూమి పూజ చేశారు. సర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ జిపి ఎన్నికల ముందు తాను ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. మేరకు తాను గురువారం వెల్లడించారు. గ్రామ ప్రజల సహకారంతో నిర్మాణాన్ని పూర్తిచేసి త్వరలో నే పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముసిగుంపుల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ



కామారెడ్డి ,జనవరి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. 2026 నూతన సంవత్సర సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అత్యవసర సమయంలో రక్తదానంకు ముందుకు వచ్చిన వ్యాపారవేత్త





భిక్కనూరు,జనవరి 01 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన రాములు అనే పేషెంట్ కు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏ బి పాజిటివ్ గ్రూప్ గల రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ చేయడంతోనే రక్తదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దిలీప్ హుటాహుటిన వచ్చి రక్త దానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్, ఈ క్రమంలో ప్రశాంత్, భరత్, పేషెంట్ కుటుంబ సభ్యులు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతనిధి జనవరి 01:

వనపర్తి జిల్లాలో జనవరి 1 నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను అత్యంత సవ్యంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహిం చాలి అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా రోడ్డు రవాణా అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన అవగాహన గోడపత్రికలు, కరపత్రికలు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నెల రోజుల పాటు జరిగే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం రోజుకొక కార్యక్రమం చొప్పున నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్ల లో విద్యార్థులు, యువత, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, పాఠశాలల మేనేజ్మెంట్ బస్సు డ్రైవర్లకు సంఘాల వారిగా ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జనవరి 8న కలెక్టరేట్ నుంచి ట్యాంక్ బండ్ వరకు భారీ బైక్ ర్యాలీతో పాటు లఘు నాటికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. జనవరి 9న జిల్లాలోని అన్ని లారీ డ్రైవర్లకు, 13న ఆటో డ్రైవర్లకు, జనవరి 19న తుఫాన్ మరియు ఇతర లైట్ గూడ్స్ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, చికిత్స శిబిరాలు నిర్వహిం చేందుకు షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ను ప్రణాళిక ప్రకారం నిర్వహించి, అవగాహన సదస్సులను విజయవంతం చేయాలని జిల్లా రోడ్డు రవాణా అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, వెహికిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సారథికి 'నవ' శుభాకాంక్షలు





**– సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మంత్రి పొంగులేటి**

తెలంగాణ పత్రిక జనవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**– జిల్లాలో అందుబాటులో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్**

**– యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు**

**– యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

తెలంగాణ పత్రిక జనవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భీమా కోరేగావ్ విజయోత్సవ సభ నిర్వహించిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ

తెలంగాణ పత్రిక జనవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఈరోజు జరిగిన బీమా కోరేగావ్ విజయోత్సవ సభను ఉద్దేశించి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ బీమా కోరేగావ్ విజయం అనేది కేవలం ఒక యుద్ధం మాత్రమే కాదు ఇది భారతీయ సామాజిక చరిత్రలో మహర్ల ధైర్యానికి సమానత్వానికి చిహ్నం అన్నారు 18వ శతాబ్దం చివరిలో మరియు 19వ శతాబ్దం ఆరంభంలో పూణేను కేంద్రంగా చేసుకొని పీష్వా పాలన సాగించి రెండవ బాజీరావు పాలనలో మనుధర్మం దాని అత్యంత క్రూరమైన రూపంలో అమలులో ఉండేది ఈ కాలం దళితులకు ముఖ్యంగా మహార్లకు నరక ప్రాయం లాంటిది. ఎంతోకాలంగా మహర్లు బయటకు రాకూడదు ఎందుకంటే వారి నీడ అగ్రవర్ణాల మీద పడకూడదు . ఈ పరిస్థితులలో మహర్లలో తీవ్రమైన అగ్రహాన్ని కసిని రగిలించాయి. పీష్వా అహంకారం మేరకు మహార్లు ముందుగా పీష్వా బాజీరావు వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేశారు. మేము దేశద్రోహులం కామ్ మీ తరఫున బ్రిటిష్ వారితో యుద్ధం చేస్తాం . మాకు సైన్యములో అవకాశం ఇవ్వండి దీనికి ప్రతికారంగా మాపై ఉన్న అమానవీయ ఆంక్షలు తొలగించండి అని వారు కోరారు. కుల అహంకారంతో ఉన్న పీష్వా వారిని అవమానించి మీరు శూద్రులు యుద్ధం చేయడానికి అనహర్వులు అని గెంటేశారు ఆత్మ అభిమానం దెబ్బతిన్న మహర్ లకు బ్రిటిష్ ఒక అవకాశం ఇచ్చింది మీరు మాతో కలిసి సిద్ధం చేస్తే సమాన జీతం గౌరవం ఇస్తామని చెప్పారు



మహర్లు బాంబే నేటివ్ ఇన్ఫాంట్రీలో చేరారు వారికి ఇది ఉద్యోగం కాదు అనీసి వేసిన వ్యవస్థపై తిరుగుబాటు చేసే అవకాశం అన్నారు. ఈ యుద్ధంలో పీష్వా బాజీరామ్ సైన్యం మొత్తం 28 వేల మంది. బ్రిటిష్ మహర్ సైన్యం 834 మంది ఇందులో 500 మంది మహర్ సైనికులు 1818 జనవరి 1న కెప్టెన్ స్టాంటన్ నాయకత్వంలోని బ్రిటిష్ దళం డిసెంబర్ 31న రాత్రి శిరూర్ నుండి బయలుదేరింది. వారు రాత్రంతా దాదాపు 27 మైళ్ళు నడిచి జనవరి 1 ఉదయానికి కోరేగాం గ్రామానికి చేరుకున్నారు అప్పటికి బీమా నదికి ఆవలి వైపున పీష్వా సైన్యం భారీగా దింపింది కానీ మహర్ సైనికులు వెనకడుగు వేయలేదు మట్టి గోడలను రక్షణగా చేసుకుని పోరాడారు భీకరంగా దాడి చేశారు యుద్ధం జరుగుతున్నప్పుడు మహర్ సైనికులకు కనీసం నీరు తాగడానికి కూడా అవకాశం లేదు నదిలో నీరు ఉన్న శత్రువుల దాడి వల్ల అక్కడికి పోలేకపోయారు ఆకలి దాహంతో నకనకలాడుతూనే వారు కత్తి పట్టారు పీష్వా సైన్యాన్ని చిత్తుచిత్తుగా ఓడించినారు రాత్రి 9 గంటల సమయానికి పీష్వా సైన్యం వెనుతిరగటం ప్రారంభించింది 800 మంది ముందు ఓటమిని అంగీకరించి పారిపోయింది. ఈ యుద్ధంలో నాయకత్వం వహించిన మహర్ నాయకులు రత్నాక్, గన్ నాక్ ,హెగ్ నక్, వంటి వీరులు కెప్టెన్ స్టాంటన్ వ్యూహాలకు తమ ప్రాణాలను అడ్డంగా పెట్టి అమలు చేశారన్నారు. దాదాపు 100 సంవత్సరాల పాటు ఈ చరిత్ర మరుగున పడిపోయింది దీనిని తిరిగి వెలుగులోకి తెచ్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు 1927 జనవరి 21న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన అనుచరులతో కలిసి బీమా కోరేగావ్ విజయ స్తంభాన్ని సందర్శించారు దళిత ఆత్మ గౌరవాన్ని చిహ్నంగా జరిగిన ఈ యుద్ధం పురస్కరించుకొని విజయోత్సవ సభను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డిఓ గులగట్టు ఎల్లయ్య గౌరవ పెద్దలు కొరివి దయానంద్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ దాసరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బద్రునాయక్ అంబేద్కర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు నార్మల్ల వెంకన్న కె రామారావు వర్కింగ్ ప్రెసిడెంట్ పాలపాటి మిన్ను మీడియా ఇన్చార్జి పాగా యోనా నల్లపురమేష్ ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు గాదరి బాబు బిందె రమేష్ తలారి శేఖర్ గోపాల్ చింతపల్లి వెంకటేశ్వర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## స్నేహా సొసైటీలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, జనవరి 1, తెలంగాణ పత్రిక

మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రే కన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సురాబత్తుని శ్రీనివాసరావు జిల్లా చైర్మన్ ఐ క్యాంప్స్, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ –అయ్యప్ప సేవ చాలా సంవత్సరాల నుండి సేవలను అందిస్తుందని రాబోయే కాలంలో కూడా స్నేహ సొసైటీ ప్రారంభించబోతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ చాలా సేవా కార్యక్రమాలను చేపట్టి పేదలకు, వృద్ధులకు, దివ్యాంగులకు సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ 2026 సంవత్సరంలో వయోజన దివ్యాంగులకు వృత్తి నైపుణ్యాలను పెంచడానికి వృత్తి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తుందని అదేవిధంగా వృద్ధాశ్రమాన్ని పునః ప్రారంభిస్తుందని, చారిటీ కంటి ఆసుపత్రిని తిరిగి ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు టి. వీరేశం, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ కార్యదర్శి కే పోశెట్టి, కోశాధికారి కే సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కే లక్ష్మణ్ మరియు స్నేహ సొసైటీ దివ్యంగా బాలలు సిబ్బంది మరియు స్నేహ టీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

- రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా?
- నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష
- న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం

తెలంగాణ పత్రిక జనవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు.నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు.




ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను, అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ కి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర్ణ కుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జనవరి 01 (తెలంగాణ పత్రిక):

జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు –2026 సడక్ సురక్ష అభియాన్ జనవరి 01నుండి 31 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రహదారి భద్రతా మసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారి భద్రత మసోత్సవాలు జనవరి 1 నుండి జనవరి 31 వరకు నిర్వహిస్తున్నారని ఈ నెల మొత్తం రోజువారీగా ఏ రోజు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో షెడ్యూలు అందివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా





తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పలు విద్యాసంస్థల్లో మరియు కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్లపై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రతి అధికారి పనిచేయాలని ఆదేశించారు. అధికారులు అందరితో రోడ్డు భద్రత మసోత్సవాల సంబంధించి ప్రతిజ్ఞను చేయించారు. వివిధ కరపత్రాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్టిఏ కమిటీ సభ్యుడు సూర్య వర్మ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో 'అనంత. చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు అన్నదానం
- ఆదర్శంగా నిలిచిన చండూరు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అనంత చంద్రశేఖర్ గౌడ్

తెలంగాణ పత్రిక చండూరు, జనవరి 01

పుట్టినరోజు వేడుకలంటే కేవలం ఆర్భాటాలు, కేక్ కటింగ్‌లకే పరిమితం కాకుండా, సాటివారికి సాయపడటమే నిజమైన వేడుక అని చాటిచెప్పారు చండూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్.నేడు తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అంగడిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అనంతచంద్రశేఖర్ గౌడ్ స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు



రుచికరమైన భోజనాన్ని వడ్డించి, వారితో కాసేపు ముచ్చటించారు. తన పుట్టినరోజు నాడు చిన్నారుల ఆకలి తీర్చడం, వారి ముఖాల్లో ఆనందం చూడటం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నాయకులు అంటే ఆడంబరాలకు పోకుండా, సమాజానికి, ముఖ్యంగా భావి భారత పౌరులైన విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తను చదువుకున్న అంగడిపేట స్కూల్ పిల్లల మధ్య ఇలా పుట్టినరోజు జరుపుకోవడం తన జీవితంలో మర్చిపోలేని తీపి జ్ఞాపకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు బోయపల్లి బిక్షపతి గౌడ్, జెల్ల శ్రీను, పనస ఆంజనేయులు, చింతకుంట్ల వెంకన్న, మధు యాదవ్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులకు అన్నదానం చేసి ఉదారతను చాటుకున్న అనంతచంద్రశేఖర్ గౌడ్‌కు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ లో గోల్డ్ మెడల్ సాధించిన కార్తీక్ రాజు.

అనంతగిరి : జనవరి 01 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన మేళ్లచెర్వు కార్తీక్ రాజు జాతీయ స్థాయి మాస్టర్ ఆర్ట్ లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గురువారం స్థానిక సర్పంచ్ నదిగామ శ్రీనివాసరావు కార్తీక్ రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఇటీవల ముంబై నగరంలో నిర్వహించిన అతిపెద్ద జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ పోటీల్లో మొదటి బహుమతి పొంది గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అవడం హర్ష నియమన్నారు.కార్తీక్ రాజు ప్రతిభతో గ్రామానికి గర్వించదగ్గ కీర్తి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభను కనబరిచి గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి గుర్తింపుని తీసుకు రావాలని ఆయన కాంక్షించారు. అనంతరం కార్తీక్ రాదని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి వెంకన్న,మేళ్లచెరువు జాకరయ్య, పగిడి రామారావు,గూడపూరి కృష్ణ,శీలం సైదులు,చిప్పల వెంకటి,బుర్ర వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోరంటాల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

- గురువారం నూతన సంవత్సరం కావడంతో పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 01



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరం గురువారం సందర్భంగా సాయిబాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో మంత్రోచ్చారణతో పాటు కొబ్బరికాయలు కొట్టి వారి వారి పేరు పైన అర్చనలు జరిపించారు ఈ నూతన సంవత్సరం గురువారం రావడం శ్రీ షిరిడి సాయిబాబా రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున సాయిబాబా ఆలయంలోకి తరలివచ్చారని ఆలయ అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి ఈ సంవత్సరం వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని షిరిడి సాయిబాబా యొక్క కృప వారి పై కలగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆలయంకు వచ్చిన వారికోసం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## కోటగిరిలో నూతన సంవత్సర వేడుకలు.

- ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో....



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 1.

కోటగిరి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి స్వీట్లు పంచు కొని ఒకరినికోకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ. తెలుగు జాతీయ గర్వించదగ్గ వ్యక్తి, తెలుగు జాతి కీర్తి స్ఫూర్తి ఎన్టీఆర్కి ఈ నూతన సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ఇవ్వాలని అన్నారు.ఉమ్మడి కోటగిరి, పోతంగల్ మండల ప్రజలకు వారు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్, ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు దొప్పల పూడి శ్రీధర్,సెక్రెటరీ ఉదయ భాస్కర్, శ్రీ రామాలయ కమిటీ నూతన అధ్యక్షులు దమ్మలపాటి చౌదరి, మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, తాజా మాజీ కోటగిరి సింగిల్ విండో చైర్మన్ కూచి సిద్దు, కొల్లూర్ రమేష్, నార్ల సాయి శ్రీనివాస్, వేములపల్లి ఆనంద్, పత్తి లక్ష్మణ్, కూచి సిద్దయ్య,తెల్ల రవి,పుల్లల మోహన్రావు,దమ్మలపాటీ బాబురావు,యార్లగడ్డ రవి, తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి కమ్యూనిటీ క్యాలెండర్ ఆవిష్కరణ



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 1 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురంలో శ్రీ వాల్మీకి మహర్షి సమితిబీరంగూడ ఆధ్వర్యంలో బోయ వాల్మీకి కమ్యూనిటీ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. సంగమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాల్మీకి మహర్షి ఆశయాలు, సమాజ అభివృద్ధి లక్ష్యాల పై నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా బోయ కృష్ణయ్య, వెంకటరమణ, వెంకట రాములు, నాగరాజు, సుధర్శన్, బుచ్చయ్య తదితరులు పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వాల్మీకి సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం సుసంపన్నంగా సాగగా, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులను అభినందించారు.

## మన్నే వారి జలాల్పూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ నిర్వహించిన గ్రామస్తులు

- వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ





వెల్దుర్తిమండల ప్రతినిధి, జనవరి 01 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నూతన సంవత్సరం పురస్కరించు కొని గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ ప్రతినిధులు, గ్రామ యువకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వీధులు శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంగి కృష్ణ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి

- బిఎస్పి శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్



మందమర్రి టౌన్ జనవరి 01 (తెలంగాణ పత్రిక )

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమావేశం మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల మామ్స్ మిల్లెట్స్ హోటల్ నందు నిర్వహించారు. అనంతరం నాయకులు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశం వాడి వేడిగా సాగింది, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఏనుగు జెండా ఎగరవేస్తామన్నారు నాయకులు, జిల్లాలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు మరియు అన్ని మునిసిపాలిటీలతో పాటు మందమరి మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జగిత్యాల జిల్లాల జోనల్ ఇన్చార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మడిపల్లి రాములు, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగుడలో పార్టి సిపేటరీ రూరల్ అప్రసియల్ కార్యక్రమం.



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 01 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో పిఆర్ఏ కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ ఈ కమ్యూనిటీ సైన్స్ హైదరాబాద్ కళాశాల నుండి ఏ ఆర్ డబ్ల్యు ఈ వారు గ్రామ అవగాహన అనుభవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌదరిగుడ గ్రామ సర్పంచి మల్చలం లక్ష్మీ లింగం, చౌదర్ గూడ గ్రామ ప్రజలు కళాశాల అధ్యాపకులు పి జానకి శ్రీనాథ్, శిరీష,దీప్తి, శ్వేత, గాయత్రి,స్నేహలత, ప్రెట్టి రాణి,దీపఅమోగ్ పాల్గొన్నారు. చౌదరిగుడ గ్రామంలో సామాజిక నిర్మాణం వనరులు, రవాణా మార్గాలు, సమస్యలు, కాల పట్టిక, మొబిలిటీ మ్యాప్ వంటి అంశాలపై పిఆర్ఏ పద్ధతుల ద్వారా లోతైన విశ్లేషణ చేపట్టబడింది. మూఢనమ్మకాల పైన అవగాహన, అక్షరాస్యతను పెంచి నిరక్ష రాసులలో చైతన్యాన్ని పెంపొందించారు. గ్రామస్తులతో నేరుగా మమేకమై గ్రామ సమస్యలు వనరులు గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో పలు సూచనలను సూచించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి అమూల్యమైన అనుభవం గా నిలిచిందని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా చౌదరిగుడా గ్రామ సర్పంచి మల్చలం లక్ష్మి లింగం శాస్త్రవేత్తలకు విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర పోలీసు సేవ పథకాల జాబితాలో చిలుకూరు వాసులు



చిలుకూరు జనవరి 01: ( తెలంగాణ పత్రిక )

రాష్ట్ర పోలీస్ శాఖ ప్రకటించిన సేవా పతకాల జాబితాలో చిలుకూరుకు చెందిన ఇద్దరు పోలీస్ అధికారులు చోటు దక్కించుకుని మండలానికి గర్వకారణ మయ్యారు. రాష్ట్ర పోలీస్ శాఖలో అత్యున్నతంగా భావించే మహోత్తమ సేవా పతకానికి చిలుకూరుకు చెందిన సంక్రాంతి రవికుమార్ ఎంపికయ్యారు. ప్రస్తుతం సైబరాబాద్ సైబర్ విభాగంలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రవి కుమార్, 1992లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం మండలంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనేక సవాళ్లను ఎదుర్కొంటూ విధుల్లో ప్రతిభ చూపిన ఆయన, అంచెలంచెలుగా ఉన్నత పదవులను అధిరోహించారు. త్వరలోనే జిల్లా ఎస్పీగా పదోన్నతి పొందనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయన ఇండియన్ పోలీస్ మెడల్ సహా అనేక ప్రతిష్టాత్మక పతకాలను అందు కున్నారు. భారత రాష్ట్రపతి అందించే రాష్ట్రపతి పోలీస్ పతకానికి కూడా రవికుమార్ ఒక అడుగు దూరంలో ఉన్నారని అధికారులు చెబుతున్నారు. విధుల పట్ల నిబద్ధత ఉంటే గౌరవాలు స్వయంగా వస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా, పోలీస్ ఉన్నత సేవా పతకానికి చిలుకూరుకు చెందిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కట్టెకోల వీరబాబు ఎంపికయ్యారు. 2010లో మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తిలో విధుల్లో చేరిన వీరబాబు, ప్రస్తుతం మల్కాజిగిరి ఎస్పీ కార్యాలయ పరిధిలోని ఆల్వాల్‌లో డీఐగా సేవలందిస్తున్నారు. అంతకు ముందు సూర్యాపేట జిల్లాలో ఇంటెలిజెన్స్ విభాగంలో కూడా విధులు నిర్వహించారు. ఈ ఇద్దరు అధికారులకు జనవరి 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పతకాలు ప్రదానం చేయనున్నట్లు సమాచారం. చిలుకూరు మండల ప్రజలు ఈ విజయాల పై హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులను అభినందిస్తున్నారు.

# ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటె సంప్రదించండి

- మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్

హుజురాబాద్ జనవరి 01 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్



లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ సందర్భంగా పొన్నం ప్రభాకర్, ప్రణవ్ బాబుని కలిసిన నేతలు





హుజురాబాద్ జనవరి 01 (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్‌లో గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబును దేశిని కోటి, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై స్వల్పంగా చర్చ జరిగింది. ప్రజలకోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆశించిన ఫలితాలు ఇవ్వాలని, ముఖ్యంగా రవాణా శాఖతో పాటు బీసీ సంక్షేమ రంగంలో జరుగుతున్న కార్యక్రమాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ప్రణవ్ బాబు హుజురాబాద్‌లో ప్రజలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం రాష్ట్రానికి శుభ ఫలితాలు తీసుకురావాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూరాలని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీలో ములుగురి సదన్న, ఎర్రం సతీష్ రెడ్డి, బొంగోని వీరన్న, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్, పాతకాల అనిల్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

- హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు..

హుజురాబాద్ జనవరి 01 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని విధిగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్ల పై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతుందన్నారు. అందుకే వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,



కార్లు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని చెప్పారు. అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు.అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రాణనష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మీద వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు.

**ముఖ్య సూచనలు:**

హెల్మెట్ ధరించాలి సీటు బెల్ట్ పెట్టుకోవాలి మొబైల్ ఫోన్ వాడకూడదు మద్యం సేవించి వాహనం నడపకూడదు అతివేగం తగ్గించాలి ట్రాఫిక్ నియమాలు, సంకేతాలు పాటించాలి. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

- ఈటల చేసిన అభివృద్ధి తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమీ లేదు

హుజురాబాద్ జనవరి 01 (తెలంగాణ పత్రిక)

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు.గతంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఈటల రాజేందర్ గారు అన్ని రకాల అభివృధి చేశారని,నేటికీ ఆయన చేసిన అభివృద్దే కనపడుతుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం



గానీ,స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గానీ చేసింది శూన్యం అని నాయకులు స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచాడని,గెలిచిన తర్వాత నియోజక వర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని బీజేపీ నాయకులు మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏం చేసింర్రో చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని వారు స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని పట్టణ ప్రజలకు బిజెపి నాయకులు హామీ ఇచ్చారు. విజ్ఞులైన జమ్మికుంట పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్, పోడేటి అనిల్, ఇటుకల సరూప, గర్రెపల్లి నిరుపా రాణి,మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్ధన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకూరి రాజేష్, ఊడుగుల మహేందర్, శనిగరపు రవి,గుర్రం పరుశురాం,గట్టు రాకేష్, కడెం సతీష్,అహ్మద్ పాషా, పుల్లూరు ప్రశాంత్, పసునూటి శివ, లల్లూ కొండపర్తి ప్రవీణ్,ముకుంద సుధాకర్,యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్,రావుల మైపాల్,అప్పల రవీందర్, పోలు వెంకటేష్,మంతిని అశోక్,మేడిపల్లి కుమార్,కవంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి ఎన్నికల హామీ మేరకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేయాలి

- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి

చిలుకూరు జనవరి 01: ( తెలంగాణ పత్రిక )





కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా తెలంగాణ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి చిలుకూరు మండలం రామాపురం గ్రామంనికి చెందిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో డాటూ రైజు పౌండేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సమయాల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు పింఛన్లు 6000 పెంచాలని వికలాంగులకు 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసేలా తెలంగాణ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో చర్యలు తీసుకోవడంతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాట్ రైజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ రెడ్డి'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం,ప్రజా గాయకుడు నల్గొండ గద్దర్,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్,స్పెషల్ బీడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడు లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

- జిల్లా అధికారులు కలసికట్టుగా కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 01 తెలంగాణ పత్రిక



2026 సంవత్సరంలో సరికొత్త ప్రణాళికతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ సత్య శారద ప్రేరేపించారు ,గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓలు ఉమారాణి, సుమా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తహశీల్దార్లు, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, ట్రెసా సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కేక్ కట్ చేసి 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అధికారులు సిబ్బంది కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాలలు, ఉద్యోగులు, టవల్స్ బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బుక్స్ పెన్నులు వాటర్ బాటిల్స్ జిల్లా పూల బొకేలు అందజేస్తూ కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం టీజీఓ, టీఎన్జీవో, ట్రస్సా యూనియన్ల క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ ఇంచార్జ్ డిఆర్డిఓ రాం రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి లు, టీఎన్జీవో ప్రెసిడెంట్ బోనాల కిషన్, ఆర్డిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఫణి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.

# ఘనంగా గోపాల నవీన్ రాజ్ జన్మదిన వేడుకలు

- పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు బ్లాంకెట్స్.......
- విద్యార్థులకు పరీక్ష ప్యాడులు.........
- 3 గ్రామాలకు ఫ్రీజర్ బాక్సులు.......
- పంపిణీ చేసిన గోపాల నవీన్ రాజ్

పరకాల/గీసుకొండ జనవరి 01 తెలంగాణ పత్రిక






ఘనంగా గోపాల నవీన్ రాజు జన్మదిన వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలా భాగంగా ధర్మారంలా భారీ కేక్ అభిమానుల సమక్షంలో కట్ చేశారు. అనంతరం పేద ప్రజలకు బ్లాంకెట్స్, పంచారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణి చేసారు. అలాగే ధర్మారం మొగిలిచర్ల, పోతారాజుపల్లి గ్రామ చర్చిలకు ఫ్రీజర్‌లను పంపిణి చేసారు. నవీన్ రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కొమ్ముల కిషోర్ కుమార్, మంద బాబురావు పి సి సి మెంబెర్ మీసాల ప్రకాష్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి,ప్రజాప్రతినిధులు కేడల జనార్దన్, పద్మ, మడిశెట్టి రాజయ్య, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజుకుమార్, డోలే చిన్ని, సిలువేరు సాంబయ్య,, కొట్టె ముట్టిలింగం, ఉన్నారు అభిమానులు మడిశెట్టి రవి, నీరటి యాదగిరి, గోపాల శ్రీనివాస్ కొక్కొండ శ్రీకాంత్,రాజు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావును గురువారం నూతన సంవత్సరం సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ విటల్ యాదవ్ రామచందర్ చంద్రశేఖర్ శ్రీనివాస్ ఈశ్వర్ సంతోష్ ఖాదర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రవేంత్ రెడ్డిని కలిసిన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

సీఎం రేవంత్‌రెడ్డిని ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీలు మందుముల పరమేశ్వర్‌రెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్ కలిశారు. గురువారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోలగాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 1:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి వారికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ కేంపియన్ చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోలగాని వెంకటేష్ గౌడ్, అనంతరం మిర్యాలగూడ మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్ ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. బడుగు బలహీన వర్గాలు వికలాంగులు అంటే ఎంతో ప్రేమ అని వికలాంగుల దగ్గరకు వచ్చి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం లోని ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని ఈ కొత్త సంవత్సరం వారికి అన్ని విధాలా కలిసి రావాలి అని అన్నారు.

## ఆర్టీసీ డిపో లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభోత్సవం



నర్సంపేట జనవరి 01 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు సడక్ సురక్ష -జీవన్ రక్ష అనే నినాదంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట సర్కిల్ ఇనిస్పెక్టర్ రఘుపతి రెడ్డి ముఖ్య అతిధి గా హాజరైనారు.వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించుకుంటూ డ్రైవింగ్ చేయాలనీ వారు కోరారు. డ్రైవర్ వేముల రవి ని ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ , సూపర్వైజర్లు,గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరా రెడ్డి డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 01 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో 25 మండల పూజ సిల్వర్ జూబ్లీ మహోత్సవంలో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని శ్రీ ధర్మ శాస్త్రా అయ్యప్ప స్వామి దేవాలయం యందు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. మహపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఉప్పల్ మినీ శిల్పరామంలో నూతన సంవత్సరశీ సాంస్కృతి కార్యక్రమాలు అలరించిన కూచిపూడి నృత్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామంలో నూతన సంవత్సరం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం శ్రీ మానస స్కూల్ అఫ్ డాన్స్ ప్రణవి తుమ్మటి శిష్య బృందం కూచిపూడీ నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది వినాయక కౌతం బ్రహ్మాంజలి జతిస్వరం తారంగం అన్నమయ్య కీర్తన రామదాసు కీర్తన శబ్దం స్తుతి అంశాలను కళాకారులూసింధు పూర్వీక శాన్వి సహస్ర రిషిక అధ్య అక్షర లీలావర్షిణి అలేఖ్య నాగ మానస మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

2026 నూతన సంవత్సర సందర్భంగా చిల్కానగర్ డివిజన్ నాయకుల తో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి కోకొండ జగన్ ఫర్క్యూక్ శ్యామ్ బాలు ఓబేద్, సాయి గౌడ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర సెక్రటరియేట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవ్వాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులుకార్యకర్తలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని తన నివాసంలో అలాగే డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు నేతలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వేం నరేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహా దారులు వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహమ్మద్ రఫీక్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 1 తెలంగాణ పత్రిక

గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభసందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

తెలంగాణ పత్రిక జనవరి1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



వ్యక్తిగతంగా, రాజకీయంగా ఈ ఏడాది మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించడం జరిగింది. 2026 సంవత్సరం రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీకి, అధినేత కేసీఆర్ గారికి అత్యంత అనుకూలించే ఏడాది అవుతుంది అనటంలో ఎంటువంటి సందేశం లేదు.ఈ సందర్భంగా 2026 అంటే 2.సంవత్సరాలు వృథా.సంక్షేమం 2.లక్షల ఉద్యోగాలు ఏవీ 6.గ్యారంటీలు ఎక్కడ. అన్నట్టు తయారయింది, ఇదే ఈ ఏడాది భారత రాష్ట్ర సమితి నినాదం అవుతుందని రాకేష్ రెడ్డి అన్నారు.

# ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ యూనియన్

తెలంగాణ పత్రిక జనవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



అధ్యక్షులు కి,ఉపాధ్యక్షులు కి,సహాయ కార్యదర్శి కి,కోశాధికారి కి,గౌరవా ధ్యక్షులకు, గౌరవ సలహాదారులకు,వర్కింగ్ ప్రెసిడెంట్లకు, ప్రచార కార్యదర్శు లకు, కార్యవర్గ సభ్యులకు,మేస్త్రీసోదరులకు,మరియు వర్కర్స్ సోదరులకు, ఈ గ్రూప్ లో ఉన్న ఇతర పెయింటర్స్ యూనియన్ల సభ్యులకు, మేస్త్రీలకు, వర్కర్లకు, ప్రతీ ఒక్కరికీ ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ యూనియన్ తరపున మీకు, మీ కుటుంబ సభ్యులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రధాన కార్యదర్శి: కొర్లపాటి. శ్రీనివాస్.

## గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస సంస్థలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా





తెలంగాణ పత్రిక జనవరి 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం సహకార్ నగర్ ప్రాంతంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణపునరావాస సేవా సంస్థలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, వాసుదేవ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నున్న నాగేశ్వరావు మానసిక దివ్యాంగుల పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి, వారికి టీషర్టు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మానసిక దివ్యాంగుల సంక్షేమానికి గాయత్రి సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని, సంస్థకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.సంస్థ స్థాపకులు చట్టు నందిని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, తమ సంస్థకు నిరంతరం సహకారం అందిస్తున్న ఎవఎష్ట్రఖుజవ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం ఆర్. సైదులు, పి. మంజుల, నాగయ్య, వెంకటేష్ గార్లతో పాటు ఇతర సభ్యులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మావోలకు ఊహించని షాక్.. లొంగిపోయిన కీలక నేతలు

తెలంగాణ పత్రిక జనవరి 01




మావోయిస్టు ఉద్యమానికి వరుసగా గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. దళంలోని మరో అగ్రనేత బర్సెదేవా తనతో పాటు 15 మంది మావోయిస్టులతో కలిసి తెలంగాణ రాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం బర్సెదేవా తెలంగాణ పోలీసుల అదుపులో ఉన్నప్పటికీ, ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకటి రెండు రోజుల్లో పోలీసుల నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. బర్సెదేవా, ఇటీవల పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కరడుగట్టిన మావోయిస్టు నేత హిడ్మాతో కలిసి సుమారు 15 ఏళ్ల పాటు సుదీర్ఘంగా పనిచేసినట్లు తెలుస్తోంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ)లో కమాండెంట్‌గా పనిచేసిన బర్సెదేవా, అనేక కీలక మావోయిస్టు ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన పలు దాడుల్లో బర్సెదేవాది కీలక పాత్ర ఉన్నట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు గతంలోనే పేర్కొన్నారు. ఆయనపై ప్రస్తుతం రూ.50 లక్షల రివార్డు ఉంది. ఇటీవల భద్రతా బలగాలు చేపడుతున్న 'ఆపరేషన్ కగార్' పేరుతో సాగుతున్న వరుస ఎన్‌కౌంటర్లు, కఠిన చర్యల నేపథ్యంలోనే బర్సెదేవా లొంగిపోయినట్లు సమాచారం. మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు, దళం బలహీనపడుతున్నడానికి నిదర్శనమని భద్రతా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.